

జెండా ఆవిష్కరణ అనంతరం వందనం చేస్తున్న మండలి ఛైర్మన్ స్వామిగౌడ్, పాలనాధికారి చంపాలాల్, ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్, ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, కోనప్ప

ఈనాడు
కుమురం భీం

బుధవారం 16 ఆగస్టు 2017 | 16 పేజీలు

అభివృద్ధి దిశగా.. అడుగులు

శాసన మండలి ఛైర్మన్ కె.స్వామిగౌడ్



మాట్లాడుతున్న మండలి ఛైర్మన్ స్వామిగౌడ్



ఆకట్టుకున్న విన్యాసం

ఆసిఫాబాద్, న్యూస్‌టుడే

సమగ్రాభివృద్ధి దిశగా జిల్లా ముందుకు సాగుతోందని శాసన మండలి ఛైర్మన్ కె. స్వామిగౌడ్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన స్వాతంత్ర్య దిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మొదట జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో పోరాట యోధుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నామన్నారు. అలాంటి వారిని స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాలన ప్రజల చెంతకు చేర్చే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చిన్న జిల్లాలను ఆవిష్కరించారన్నారు. తద్వారా అభివృద్ధి, సంక్షేమ ఫలాలు క్షేత్ర స్థాయిలో చేరే అవకాశం ఏర్పడిందన్నారు.

కార్యక్రమంలో పాలనాధికారి చంపాలాల్, జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్, జేసీ అశోక్‌కుమార్, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, కోనప్ప, జిల్లా అటవీ అధికారి రంజిత్ నాయక్, సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే సమ్మయ్య, జడ్పీటీసీ సభ్యులు కొయ్యల ఏమాజి, అరిగెల నాగేశ్వర్‌రావు, ఎంపీపీ తారాబాయి, సర్పంచి సరస్వతి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గంధం శ్రీనివాస్, సింగిల్ విండో ఛైర్మన్ అలీబిన్ అహ్మద్, ఎంపీటీసీ సభ్యులు, ఆర్‌డీఓ సురేష్, డిప్యూటీ కలెక్టర్ రాఠోడ్ రమేశ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి దిశగా జిల్లా...

జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల నివేదికను

(మిగతా 7లో)









కలెక్టర్ చంపాలాల్ ఆలపించిన పాటకు నృత్యం చేస్తున్న కేజీబీవీ విద్యార్థినులు

అలరించిన విద్యార్థినుల వేషధారణలు; నృత్యం

ఇక 'స్వచ్ఛ' కాగజ్‌నగర్

- ఇళ్లలో మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి
- ఓడీఎఫ్ ప్రకటన జారీ
- 28 వరకు అభ్యంతరాల స్వీకరణ



లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్న బల్దియా అధికారులు

కాగజ్‌నగర్, న్యూస్‌టుడే

ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి ఉండాలనేది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం. ఈ మేరకు రెండేళ్ల క్రితమే 2015 అక్టోబరు 2న ప్రకటించినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం... బిల్లుల చెల్లింపులో జాప్యం.. లబ్ధిదారులు సకాలంలో నిర్మాణాలు పూర్తి చేయలేకపోయారు. పంద్రాగస్టు వరకు స్వచ్ఛ పురపాలికలుగా ప్రకటించాలని రాష్ట్ర మంత్రి కేటీఆర్, రాష్ట్ర పురపాలక సంఘం డైరెక్టర్ శ్రీదేవి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దీంతో మరుగుదొడ్డి నిర్మాణాలకు బల్దియా అధికారులు చేసిన కృషి ఫలించింది. కాగజ్‌నగర్ పురపాలక సంఘం ఓడీఎఫ్(బహిరంగ మల, మూత్ర విసర్జన రహితం)గా మంగళవారం ప్రాథమిక ప్రకటన జారీ చేశారు. మరుగుదొడ్డి నిర్మాణాల్లో ఇంకేమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 28వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కుమురం భీం జిల్లా కాగజ్‌నగర్ పురపాలక సంఘం పరిధిలో 28 వార్డులుండగా 18 మురికివాడలున్నాయి. 12,638 గృహాలున్నాయి. పట్టణంలోని మరుగుదొడ్డి నిర్మాణాల కోసం మొత్తం 4045 దరఖాస్తులు రాగా, వివిధ కారణాలతో 1387 దరఖాస్తులను తిరస్కరించి, 2658 ఆమోదించారు. రెండు విడతలుగా ప్రభుత్వాలు రూ.3.50 కోట్లను మంజూరు చేసింది. గతంలో మరుగుదొడ్డి నిర్మాణాల్లో అవినీతి, అక్రమాలు జరగ్గా, ఈసారి ఎలాంటి లోపాలు లేకుండా ప్రభుత్వం జియో (మిగతా 7లో)

ఉత్తమ ఉద్యోగులు వీరే..

ఆసిఫాబాద్, ఆసిఫాబాద్ పట్టణం, న్యూస్‌టుడే: వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తూ ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారికి స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం శాసన మండలి ఛైర్మన్ స్వామిగౌడ్, పాలనాధికారి చంపాలాల్, ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్, ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, కోనప్పల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. జిల్లాలో 33 శాఖల నుంచి 220 మంది ఉద్యోగులు ఉత్తములుగా ఎంపికయ్యారు. వీరంతా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని ప్రశంసా పత్రాలు అందుకున్నారు. జిల్లాలో ఎంపికైన ఉత్తమ ఉద్యోగులు..

వ్యవసాయ శాఖలో..

ఖాదర్ హుస్సేన్, (ఆసిఫాబాద్ ఏఓ), దుర్గాభవానీ(ఏఈఓ, ముత్తంపేట), కృష్ణ (ఓఎస్), రాజులనాయుడు(ఎంఏఓ, బెజ్జూర్), రామకృష్ణ(ఏఈఓ, ఆసిఫాబాద్), సుశీల(ఉన్నత శ్రేణి సహాయకురాలు, ఏడీఏ కార్యాలయం, సిర్పూర్(యు).

పశు సంవర్ధక శాఖ..

ఎం. ఎం. ఖాన్(ఏడీ, వాంకిడి), ఎం. విజయ్(వీఏఎస్, వీడీ, కాగజ్‌నగర్)

గ్రామీణాభివృద్ధి శాఖ...

ఆర్. కృష్ణమూర్తి, వి. సారయ్య, డి. అన్నాజీ, సీహెచ్. ధర్మరక్షిత్, డి. ధన్‌రాజ్, బీ. సంతోష్‌కుమార్, కె. ప్రకాశ్. ఆర్. మహేష్, ఏ. ఉష, రాజశేఖర్ గౌడ్, డి. కిషన్, ఎంఏ. శాఖీర్ ఉస్మాని, ఎం. శ్రీకాంత్, కె. దేవేంద్ర, జి. కాశయ్య, పి. శ్రీనివాస్, ఎం. సంధ్య, వై. పవన్‌కుమార్. పి. శ్రీనివాస్, పి. శంకర్

సహకార సంఘం..

కొత్తపల్లి శ్రీనివాస్

విద్యా శాఖ..

ఎన్. శంకర్(ఎంఈఓ, తిర్యాణి), జి. స్వర్ణ(పీజీ హెచ్‌ఎం, జడ్పీఎస్ఎస్, కొంచవెల్లి), ఎం. ఏ. ముక్తాదీర్(జూ. అ. డీఈఓ, ఆసిఫాబాద్), వి. కిరణ్‌కుమార్(ఏఈ, డీఈఓ, ఎస్ఎస్ఏ, కేబీ ఆసిఫాబాద్)

అటవీ శాఖ..

కె. రవీందర్(ఎఫ్‌డీఓ, ఆసిఫాబాద్), ఎం. రామ్మోహన్(ఎఫ్ఆర్ఓ, బెజ్జూర్), ఎస్. వేణుగోపాల్(డీఆర్ఓ, వైల్డ్‌లైఫ్), ప్రతాప్‌నాయక్(ఎఫ్ఎస్ఓ, వాంకిడి), ఎండీ. జామా(ఎఫ్‌బీఓ, దిమ్డా)

వైద్య ఆరోగ్య శాఖ..

డా. అశోక్(పీహెచ్‌సీ వైద్యాధికారి, లింగాపూర్), మెక్‌డోలినా, లక్ష్మి(స్టాఫ్‌నర్స్, పీహెచ్‌సీ, బెజ్జూర్), రమేశ్(ఎంపీహెచ్‌ఎస్, పీహెచ్‌సీ,జైనూర్), రాధ(రెండో ఏఎన్ఎం, అడ పీహెచ్‌సీ), రాజ్యలక్ష్మి(ఆశ కార్యకర్త, గన్నవరం పీహెచ్‌సీ), టేకం పద్మాబాయి(ఆశ, పీహెచ్‌సీ, గోయగాం), స్వర్ణలత(ఏఎన్ఎం, ఆర్‌బీఎస్‌కె), రేణుక(ఎంపీహెచ్‌ఎస్, పీహెచ్‌సీ, దహెగాం), రజియా(స్టాఫ్‌నర్స్, పీహెచ్‌సీ, కెరమెరి).

మహిళ శిశు వయోజన, దివ్యాంగుల శాఖ..

జి. పద్మ(పర్యవేక్షకురాలు), ఎం. వినోద(అంగన్‌వాడీ).

పరిశ్రమల శాఖ..

ఎండీ. అజారుద్దీన్, దిగువశ్రేణి సహాయకుడు

న్యాయశాఖ..

కె. మంజుల(జూ. పర్యవేక్షకురాలు, ఆసిఫాబాద్ కోర్టు), కె. సుధీర్ కుమార్(టైపిస్ట్, ఆసిఫాబాద్). బి. లక్ష్మీకాంత్(జూ. అ. సిర్పూర్ కోర్టు), పి. అనీల్(ఓఎస్, ఆసిఫాబాద్ కోర్టు), కె. పోచ్చమల్లయ్య(పీఎస్, ఆసిఫాబాద్ కోర్టు), జి. గణపతి(న్యాయవాది, సిర్పూర్), టి. సూర్యకళ(టైపిస్ట్, ఆసిఫాబాద్), నిర్మల(రి. అ, ఆసిఫాబాద్), ఎస్. రవీందర్(ఏపీపీ గ్రేడ్-2)

కార్మిక శాఖ..

జి. సమ్మక్క(ఓఎస్)

ముఖ్య ప్రణాళిక విభాగం..

పి. చిన్న కొట్యానాయక్(ఎస్ఓ), ఎన్. తిరుపతి(ఎంపీఎస్ఓ, తిర్యాణి)

పోలీస్ శాఖ..

కె. సత్యనారాయణ(ఎస్ఐ, కెరమెరి), బి. శ్రీనివాస్(ఎస్ఐ తిర్యాణి), ఎం. ప్రవీణ్‌కుమార్(ఎస్ఐ సిర్పూర్(టి), బి. అశోక్(ఎస్ఐ, కౌటాల), రాణాప్రతాప్(ఎస్ఐ, డీసీఆర్‌బి), ఎన్. వామనమూర్తి(ఆర్ఎస్ఐ), ఎం. శ్రీనివాస్(ఆర్ఎస్ఐ), జె. అనీల్‌కుమార్(ఆర్ఎస్ఐ), అజయ్‌వర్మ(జూ. అ), ఎండీ. యూసూఫొద్దీన్(రి. అ), కె. వెంకటేశం(పీసీ, డీపీఓ స్టాఫ్), డి. వెంకటేశ్(పీసీ, డీపీఓ స్టాఫ్), జె. రాందన్(ఏఎస్ఐ, జైనూర్ పీఎస్), ఎం. హనుమాండ్లు(ఏఎస్ఐ,కౌటాల), ఆర్. తిరుమల(డబ్ల్యుఏఎస్ఐ, ఆసిఫాబాద్), పి. శ్రీరాములు(ఏఆర్ఎస్ఐ), ఓదేలు(ఏఆర్ఎస్ఐ), ఎన్. లాలు(హెచ్‌సీ), ఎండీ. వాజీద్(హెచ్‌సీ), జే. సుభాష్(హెచ్‌సీ, ఆసిఫాబాద్), జాఫర్(హెచ్‌సీ, ఎస్‌బీ ఫీల్డ్), తుకారాం(హెచ్‌సీ, ఎస్‌బీ ఫీల్డ్), హబీబ్ హుల్లా హుస్సేన్(ఏఆర్ పీసీ), బి. సజన్‌లాల్(హెచ్‌సీ, లింగాపూర్), ఏ. నర్సయ్య(హెచ్‌సీ, బెజ్జూర్), ఏ. సాయిబాబ(హెచ్‌సీ, కాగజ్‌నగర్), ఎం. మహేందర్ రెడ్డి(హెచ్‌సీ, కాగజ్‌నగర్), జె. సతీష్‌కుమార్(పీసీ), సిరాజ్ హైమద్(ఏఆర్ పీసీ), టీఎన్. స్వామి(పీసీ ఆసిఫాబాద్), టి. వెంకటేశ్(పీసీ), వి. రమేశ్(పీసీ), తిరుపతి(పీసీ), జే. శ్రీనివాస్(పీసీ), కె. సత్యనారాయణ(పీసీ, ఆసిఫాబాద్), కె. చంద్రమౌళి(పీసీ, తిర్యాణి), ఈ. ఉపేందర్(పీసీ, ఆసిఫాబాద్), ఎస్. రాజ్‌కుమార్(పీసీ, తిర్యాణి), వి. కిరణ్‌కుమార్(పీసీ, వాంకిడి), కె. కోమల్(డబ్ల్యుపీసీ, సిర్పూర్(టి), షహజాద్‌ఖాన్(పీసీ, కాగజ్‌నగర్), జె. సారయ్య(పీసీ,కాగజ్‌నగర్), టి. చరణ్‌సింగ్(పీసీ, బెజ్జూర్), ఎన్. చంద్రశేఖర్(పీసీ, దహెగం), షమీన బి(డబ్ల్యుపీసీ, కాగజ్‌నగర్), బి. అశోక్(ఏఆర్, పీసీ), పి. సారయ్య(ఏఆర్,పీసీ), వి. సత్యనారాయణ(ఏఆర్,పీసీ), జె. తులసి(ఏఆర్, పీసీ), జె. శరత్(ఏఆర్, పీసీ), ఎం. చిరంజీవి(ఏఆర్, పీసీ), జి. మహేందర్(ఏఆర్, పీసీ), సీహెచ్. రాజు(ఏఆర్, పీసీ). గంగాధర్(హెచ్‌జీ, ఎస్పీ క్యాంప్ కార్యాలయం), బి. చరణ్‌దాస్(హెచ్‌జీ,దహెగాం), సిమ్రాన్(డబ్ల్యుహెచ్‌జీ, సిర్పూర్(టి), సీహెచ్. వినేశ్(హెచ్‌జీ, వాంకిడి), ఏ. రాము(హెచ్‌జీ,జైనూర్). కె. జ్ఞానేశ్వర్(హెచ్‌జీ, ఎస్‌బి)

రెవెన్యూ శాఖ..

ఎం. మహేశ్, పి. కార్తీక్, యూ. రాజశేఖర్, వి. రాజేశ్వర్, అబ్దుల్ బిన్ సాలాం, జీవన్‌సింగ్, ఆర్. దేవాజీ, డి. శంకర్, బికర్ణదాస్, కె. రఘునాథ్‌రావు(ఎంఆర్ఓ కార్యాలయం, బెజ్జూర్). కె. హరిదాస్, జె. వెంకట్‌రావు, జె. అశోక్, ఎం. చందర్, ఎస్. జుగాడిరావు, ఎస్. రాజనర్సు, సాయికుమార్, ఎస్. విజయ్, శంకర్‌గౌడ్, ఎస్. పోచ్చయ్య, సీహెచ్. విలాస్, ఎం. నాగోరావు, అనంత్‌కుమార్, జి. ఉర్మిల, జి. రమేశ్, డి. తుకారాం, ఎం. బాణేష్, ఎస్. చందు, ఎండీ. సర్వర్, డి. రవికాంత్, ఎస్‌కె. జిలాని, సాయికుమార్.

ఆర్‌డబ్ల్యూఎస్(మిషన్ భగీరథ)..

పి. నాగేశ్వర్‌రావు(డీఈఈ, సబ్‌డివిజన్ కాగజ్‌నగర్). పి. సంతోష్ కుమార్(ఏఈఈ, సబ్‌డివిజన్ ఆసిఫాబాద్)

భూ కొలతల శాఖ..

జె. వసంత్‌రావు(సర్వేయర్), డి. పరమేశ్వర్(సీడీ-2), కె. లక్ష్మణ్‌రావు(ఛైన్‌మెన్)

రవాణా శాఖ..

జె. ఉమామహేశ్వర్‌రావు, కె. రాజశేఖర్.

విద్యుత్తు శాఖ..

ఎం. రంగనాథ్, జె. నిత్యకళ్యాణం, ఎండీ. ఇర్ఫాన్‌ఖాన్, ఎం. శ్రీనివాస్, ఈ. గణేష్, వి. శ్రీనివాస్, ఎ. శ్రీనివాస్, ఏ. చక్రపతి, జి. లక్ష్మణ్(హెచ్‌సీ), సీహెచ్. రవీంద్రబాబు(పీసీ)

యువజన క్రీడా శాఖ..

ఎంఏ. అజీజ్(గ్రౌండ్స్ మ్యాన్(క్రీడలు), మిట్టపెల్లి రమేశ్(సిర్పూర్(టి).

జిల్లా పరిషత్..

ఎం. శ్రీనివాస్(ఎంపీడీఓ, ఆసిఫాబాద్), సీ. వేణు(పర్యవేక్షకుడు, కెరమెరి). ఏ. లక్ష్మయ్య(సీ. అ. రెబ్బెన), డి. మహేశ్(జూ. అ. పెంచికల్‌పేట), డి. కిషన్(ఓఎస్, సిర్పూర్(టి).

టీటీడబ్ల్యూఆర్ఎస్ బాలికలు ఆసిఫాబాద్..

బి. శివలక్ష్మికుమారి, పీజీటీ.

టీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్..

ఎండీ. లతీఫ్(ప్రిన్సిపల్, రెబ్బెన), ఏ. సమూనాయక్(జేఎల్, సిర్పూర్(టి), డి. ఎల్లయ్య(పీజీటీ, ఆసిఫాబాద్). ఎం. చరణ(జేఏసీటీ, ఆసిఫాబాద్)

ఈఎస్ఐ కాగజ్‌నగర్..

ఎస్. వెంకటి(క్లీనర్), పి. వెంకటేశం, వై. రాజు

ఇరిగేషన్, క్యాడ్ డిపార్ట్‌మెంట్

కె. సునీల్ కుమార్(ఏఈఈ, ఆసిఫాబాద్ డివిజన్)

ఆరోగ్య శ్రీ..

మాచర్ల గణేష్(టీం లీడర్), దూస మందాకిని(ఆరోగ్య మిత్ర, కౌటాల)

ర.భ. శాఖ..

కె. రాము(డీఈఈ, సబ్‌డివిజన్, ఆసిఫాబాద్).

విద్యా శాఖ...

ఎండీ. ఆశ్రఫ్(ఎస్ఏ).

జీజేసీ సిర్పూర్(టి)..

జి. శ్రీధర్ సుమన్(ప్రిన్సిపల్)

డబ్ల్యూసీడీ, ఎస్సీ..

జి. పద్మ(పర్యవేక్షకురాలు), ఎం. వినోద(అంగన్‌వాడి).

సహాయ కార్మిక శాఖ కార్యాలయంలో

జి. సమ్మక్క(ఓఎస్).

జిల్లా పౌర సంబంధాల శాఖ..

జగన్, వసంత్‌కుమార్



పాలనాధికారి చంపాలాల్‌కు వినతి ఇస్తున్న వీఆర్ఏ, వీఆర్ఓల సంఘ నాయకులు

విలీనం చేయొద్దని వినతి

ఆసిఫాబాద్ పట్టణం, న్యూస్‌టుడే : గ్రామ రెవెన్యూ వ్యవస్థను వ్యవసాయ శాఖలో విలీనం చేయకుండా యథావిధిగా ఉంచాలని కోరుతూ తహసీల్దార్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి రమేశ్‌గౌడ్‌తో కలిసి వీఆర్ఓల సంఘం జిల్లా అధ్యక్షుడు బాపురావు మంగళవారం పాలనాధికారి చంపాలాల్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్లుగా ప్రజలకు సేవలందిస్తూ రెవెన్యూ శాఖలో కొనసాగుతున్న వీఆర్ఓ, వీఆర్ఏలను వ్యవసాయ శాఖలో విలీనం చేసే ఆలోచనను ముఖ్యమంత్రి విరమించుకోవాలన్నారు. లేని పక్షంలో రాష్ట్ర కమిటీతో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. వినతి ఇచ్చిన వారిలో వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణ, సభ్యులు ఉన్నారు.

పతాక ఆవిష్కరణలో మొరాయింపు

నార్నూర్, న్యూస్‌టుడే : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎగురవేసే త్రివర్ణ పతాకానికి మంగళవారం అవమానం జరిగింది.



పైకి ఎక్కుతున్న కార్యాలయ సహాయకుడు

ఎంపీపీ రాఠోడ్ గోవింద్‌నాయక్ జాతీయ పతాకాన్ని ఎగురవేసే సమయంలో పతాకానికి ఉన్న ముడి గట్టిగా మారి పతాక అవిష్కరణకు అంతరాయం కలిగి సమస్యగా ఏర్పడింది. ఎంపీడీఓ సూచన మేరకు కార్యాలయ సహాయకుడు పైకెక్కి ముడిని విప్పాడు. అప్పుడు పతాకం రెపరెపలాడింది. అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే జాతీయ పతాకానికి అవమానం జరిగిందని కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు మాట్లాడుకున్నారు.

ఉత్తమ సేవలతో ముందంజ

★ బెల్లంపల్లి జీఎం కె.రవిశంకర్

రెబ్బెన, న్యూస్‌టుడే : దేశ అభ్యున్నతి, అభివృద్ధి కోసం పని చేస్తున్న బెల్లంపల్లి ఏరియాను నిరంతర ప్రగతి సాధనతో ముందంజలో నిలుపుకునేందుకు సమిష్టిగా కృషి చేద్దామని బెల్లంపల్లి ఏరియా జీఎం కె. రవిశంకర్ అన్నారు. మంగళవారం ఏరియాలోని గోలేటి జీఎం కార్యాలయంలో సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు. దేశానికి కాంతులు నింపేందుకు కార్మికులు విధుల పట్ల పునరంకితం కావాలని, కచ్చితమైన ప్రణాళికతో వెళ్తేనే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. ఏ పరిశ్రమలో లేని విధంగా వచ్చిన లాభాల నుంచి ఉద్యోగులకు లాభాల వాటా ఇస్తున్నది ఒక సింగరేణి సంస్థ మాత్రమే అన్నారు. బొగ్గు ఉత్పత్తి సాధనలో సింగరేణి కంపెనీలో బెల్లంపల్లి ఏరియా గనులు ముందంజలో ఉన్నాయని, ఈ ఆర్థిక సంవత్సరం లోనూ ప్రథమ స్థానంలో నిలువడం ఖాయమన్నారు. ఇప్పటికే బొగ్గు రవాణాలో 14 శాతం వృద్ధి రేటు సాధించినట్లు చెప్పారు. ఏరియా ఉద్యోగుల సంక్షేమం, హరితహారంతో పాటు రక్షణ విషయంలో అన్ని ఏరియాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఏరియాలోని నిరుద్యోగ యువతకు వృత్తి శిక్షణ కోర్సులలో శిక్షణ ఇప్పించనున్నట్లు తెలిపారు. భూనిర్వాహితులను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు.

ఉత్తమ కార్మికులకు ఘనంగా సన్మానం

ప్రవర్తన, హాజరుశాతం, ఉత్పత్తికి క్రియాశీల పాత్ర పోషించిన ఉత్తమ కార్మికులను సన్మానించారు. కైరిగూర ఓసీపీ నుంచి కోడూరి రమేష్ (ఈపీ ఆపరేటర్) ఎస్. రమేష్(ఫిట్టర్), డోర్లి-1 నుంచి మంద రాములు (ఈపీ ఆపరేటర్), శనివారపు రమణారెడ్డి(ఈపీ ఎలక్ట్రిషియన్), బీపీఏ ఓసీపీ నుంచి ఎస్. గిరీష్‌చంద్ర(ఈపీ ఆపరేటర్), రాసకట్ల శ్రీనివాస్ (ఫిట్టర్),తో పాటు సింగరేణి పాఠశాల నుంచి బెస్ట్ మెటోరియన్‌గా ఎంపికైన పదో తరగతి చదవుతున్న జంగపల్లి చందనను బెల్లంపల్లి జీఎం రవిశంకర్, సేవా సమితి అధ్యక్షురాలు అనురాధ పూలగుచ్చాలు ఇచ్చి, శాలువలతో సన్మానించి, ప్రత్యేక బహుమతులు అందజేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అబ్బురపరిచాయి. ముందుగా సీఐఎస్ఎఫ్, ఎస్అండ్‌పీసీ జవాన్లు, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థుల నుంచి జీఎం గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏరియా సేవా సమితి అధ్యక్షురాలు అనురాధ, ఎస్ఓటు జీఎం కొండయ్య, సీఏవో అధ్యక్షుడు సీహెచ్ శ్రీనివాస్, ఇన్‌ఛార్జి డీజీఎం బి. సుదర్శన్, తెబొగకాసం ఉపాధ్యక్షుడు సదాశివ్, ఏఐటీయూసీ కార్యదర్శి ఎస్. తిరుపతి ప్రాజెక్టు అధికారి మోహన్‌రెడ్డి, ఏజీఎం రామారావు, డీవైపీఎం రాజేశ్వర్, సీనియర్ పీవో రామశాస్త్రి, మేనేజర్లు ఉమాకాంత్, రమేష్, మహేష్, డీజీఎం సివిల్ ప్రసాదరావు, సంక్షేమాధికారుల శ్రీకాంత్, వేణు, క్రాంతికుమార్, సేవా సమితి సభ్యులు సొల్లు లక్ష్మి, కె. శంకరమ్మ పాల్గొన్నారు.



జెండాను ఎగుర వేస్తున్న బెల్లంపల్లి ఏరియా జీఎం కె.రవిశంకర్



గోలేటిలో నృత్యాలు చేస్తున్న చిన్నారులు



ఉత్తమ కార్మికులను సన్మానిస్తున్న బెల్లంపల్లి జీఎం రవిశంకర్, సేవా సమితి అధ్యక్షురాలు అనురాధ

శకటాల ప్రదర్శన.. రాయితీ రుణాల పంపిణీ

ఆసిఫాబాద్, ఆసిఫాబాద్ పట్టణం, న్యూస్‌టుడే : స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని మంగళవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో వివిధ శాఖలకు సంబంధించిన శకటాలను అధికారులు, సిబ్బంది ప్రదర్శించారు. వైద్య ఆరోగ్య, గ్రామీణాభివృద్ధి, మహిళ శిశు వయోవృద్ధుల దివ్యాంగుల, వ్యవసాయ, అటవీ, మత్స్య, పశువైద్య, గ్రామీణ నీటి సరఫరా, నీటి పారుదల శాఖలకు సంబంధించి వారు చేపట్టే కార్యక్రమాలు, అమలు చేస్తున్న పథకాలను తెలియజేసేలా వాహనాలను అలంకరించి ప్రదర్శించారు. వీటిలో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అందిస్తున్న సేవలు, మాతా శిశు మరణాల నివారణకు తీసుకుంటున్న చర్యలు, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచేందుకు అమలు చేస్తున్న కేసీఆర్ కిట్లు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవిస్తే బాలింతలకు ఇచ్చే నగదు ప్రోత్సాహకాలను వివరిస్తూ ప్రదర్శించిన శకటం మొదటి స్థానంలో నిలిచింది. ఆరోగ్య సంరక్షణలో ప్రధానమైన శుద్ధనీటి ప్రాధాన్యం, మిషన్ భగీరథతో ఇంటింటికి నీటి సరఫరా చేసే కార్యక్రమాన్ని వివరిస్తూ ప్రదర్శించిన గ్రామీణ నీటి సరఫరా శాఖ శకటం ద్వితీయ స్థానంలో నిలిచింది. పేదలకు ఉపాధి, డ్వాక్రా రుణాలు, నీటి సంరక్షణ, బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా మార్చేందుకు వ్యక్తిగత మరుగదొడ్లు, ఇతరాత్ర అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేసేలా ప్రదర్శించిన గ్రామీణాభివృద్ధి శాఖ శకటం మూడో స్థానంలో నిలిచింది. ఆయా శాఖలకు చెందిన అధికారులకు శాసన మండలి ఛైర్మన్ స్వామిగౌడ్, పాలనాధికారి చంపాలాల్, ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్, ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, కోనప్పలు ప్రశంసా పత్రాలను అందుకున్నారు.



జెండా వందనం చేస్తున్న అశోక్‌కుమార్



జెండా వందనంలో ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్



గౌరవ వందనం చేస్తున్న కోవ లక్ష్మి

లబ్ధిదారులకు పథకాల చెక్కుల పంపిణీ..

స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పథకాల చెక్కులను అందించారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 12 మంది లబ్ధిదారులకు స్వయం ఉపాధి కోసం రూ.50 లక్షల విలువ చేసే వివిధ రకాల రుణాలను అందచేశారు. గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహిళల ఆర్థికాభివృద్ధి కోసం 505 కుటుంబాలకు రూ.12.35 కోట్లు స్త్రీ నిధి రుణాలకు సంబంధించిన చెక్కును మహిళా సంఘాలకు అందజేశారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో ఈఎస్ఎస్(ఆర్థిక చేయూత పథకం) కింద 15 మంది లబ్ధిదారులకు రూ.17.48 లక్షల విలువగల రుణాలను అందజేశారు. వీటితో పాటు మరి కొన్ని శాఖల ఆధ్వర్యంలో ఆస్తుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లు ఆకట్టుకున్నాయి.

ఇంటర్ విద్యార్థులకు బహుమతులు..

ఇటీవల మాధ్యమిక వార్షిక పరీక్షల్లో జిల్లాలో మొదటి, ద్వితీయ సంవత్సరాల్లో ప్రతిభ చాటిన ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు చెందిన 48 మంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ చాటిన పాఠశాలల విద్యార్థులకు కూడా బహుమతులు ప్రదానం చేశారు. దేశ భక్తి, జాతీయ సమైక్యతను తెలియజేస్తూ విద్యార్థుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ ప్రదర్శనలో తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులు మొదటి స్థానం, సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానంలో కేజీబీవీ విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచారు.



కాగజ్‌నగర్ గాంధీచౌక్‌లో జాతీయ జెండాను ఎగరవేస్తున్న ఎమ్మెల్యే కోనప్ప, తదితరులు



స్టాళ్లను పరిశీలిస్తున్న మండలి ఛైర్మన్ స్వామిగౌడ్, అధికారులు, ప్రజాప్రతినిధులు

నింగికెగిరిన మువ్వన్నెల జెండా

ఆసిఫాబాద్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లాలో మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. ఉదయమే జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, సంస్థల వద్ద సంబంధిత అధికారులు, ప్రతినిధులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. జాతీయ గీతాన్ని ఆలపించి వందనం చేశారు. చిన్నారులకు మిఠాయిలు, బహుమతులు అందజేశారు. జిల్లా పాలన ప్రాంగణంలో సంయుక్త పాలనాధికారి అశోక్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎస్పీ కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారి సన్‌ప్రీత్‌సింగ్, ఎమ్మెల్యే నివాసం వద్ద ఎమ్మెల్యే కోవ లక్ష్మి, అటవీశాక కార్యాలయంలో జిల్లా అటవీశాఖ అధికారి రంజిత్ నాయక్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శంకర్, జిల్లా సంక్షేమ అధికారిని సావిత్రి, నీటిపారుదలశాఖ కార్యాలయం వద్ద ఈఈ గుణవంత్‌రావు, ర.భ. శాఖ కార్యాలయం వద్ద ఈఈ వెంకట్రావ్, పీఆర్ కార్యాలయం వద్ద ఈఈ వెంకట్రావ్, డీఎంహెచ్ సుబ్బరాయుడు, పశువైద్యాధికారి సురేష్, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ప్రభాకర్, ఆర్డీఓ కార్యాలయం వద్ద డీఏఓ సూరిబాబు, మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద ఛైర్మన్ గంధం శ్రీనివాస్ ఆయా శాఖల కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థల వద్ద సంబంధిత ప్రతినిధులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.



జుబ్లీ మార్కెట్ ఆధునికీకరణ పనుల శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న శాసన మండలి ఛైర్మన్ స్వామిగౌడ్, పక్కన ఎమ్మెల్సీ పురాణం సతీష్, పాలనాధికారి చంపాలాల్, ఎమ్మెల్యే కోవ లక్ష్మి

బంగారు తెలంగాణ సాధనకు కలిసి రావాలి

ఆసిఫాబాద్ పట్టణం, న్యూస్‌టుడే : బంగారు తెలంగాణ సాధనలో ప్రతి ఒక్కరు కలిసి రావాలని శాసన మండలి ఛైర్మన్ స్వామిగౌడ్ పేర్కొన్నారు. మంగళవారం ఆసిఫాబాద్‌లో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న అనంతరం పట్టణంలో ఎమ్మెల్సీ పురాణం సతీష్, పాలనాధికారి చంపాలాల్, ఎమ్మెల్యే కోవ లక్ష్మిలతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూర్బన్ పథకం కింద రూ.2.30 కోట్లతో చేపట్టే స్థానిక జుబ్లి మార్కెట్ ఆధునికీకరణ పనులు, రూ.50 లక్షలతో పిల్లల ఉద్యానవన నిర్మాణ పనులు, రూ.పది లక్షలతో అమర వీరుల స్థూపం, రూ.1.90 కోట్లతో నిర్మించే రోడ్డు డివైడర్, సెంట్రల్ లైటింగ్, రోడ్డు విస్తరణ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సెంట్రల్ లైటింగ్ నమూనా నిర్మాణం రాజధానికి దీటుగా ఉన్నట్లు నక్షను బట్టి తెలుస్తుందన్నారు. దీనిపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న పాలనాధికారిని అభినందించారు. నిర్మాణ పనుల్లో ఆలస్యం జరగకుండా చూడాలన్నారు. అనంతరం మాట్లాడుతూ కొత్త జిల్లాల ఏర్పాటుతో ప్రజలకు పాలన చేరువగా మారిందన్నారు. మొదటి సారి కొత్త జిల్లా కేంద్రంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు కితాబిచ్చారు. పిల్లలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి కళారంగం మరింత అభివృద్ధి, కళాకారుల ప్రోత్సాహకానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వాంకిడి జడ్పీటీసీ సభ్యుడు అరిగెల నాగేశ్వర్‌రావు, డీఆర్‌డీఓ శంకర్, సర్పంచి సరస్వతి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గంధం శ్రీనివాస్, సింగిల్ విండో ఛైర్మన్ అలీ బిన్ అహ్మద్, పీఆర్ ఈఈ వెంకట్రావ్, ర.భ. శాఖ ఈఈ వెంకట్రావ్, తెరాస నాయకులు పాల్గొన్నారు.



శాసన మండలి ఛైర్మన్ స్వామిగౌడ్ నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న జేసీ అశోక్‌కుమార్



కృష్ణయ్య మతీన్ కవిత శ్రీనివాస్ సాజీద్

ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు

ఆసిఫాబాద్, ఆసిఫాబాద్ పట్టణం, న్యూస్‌టుడే : జిల్లాలో వివిధ శాఖల్లో విధులు నిర్వహిస్తూ ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారికి స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రశంసా పత్రాలను అందజేశారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న శాసన మండలి ఛైర్మన్ స్వామిగౌడ్, పాలనాధికారి చంపాలాల్, ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, కోనప్పల చేతుల మీదుగా ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను ఇచ్చారు. జిల్లాలో 33 శాఖలకు చెందిన 230 మంది ఉద్యోగులను ఉత్తములుగా ఎంపిక చేసి ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు. వీరిలో జిల్లాకు చెందిన ముగ్గురు అధికారులు సీపీఓ కృష్ణయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ సయ్యద్ మథీన్, ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు కవితలకు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికయ్యారు. మిగతా వారు జిల్లాలో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికయ్యారు. వీరంతా ప్రశంసా పత్రాలు తీసుకున్నారు. ఉత్తములుగా ఎంపికైన వారిలో జిల్లా సంయుక్త పాలనాధికారి వి.అశోక్ కుమార్, జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్, వక్ఫ్‌బోర్డు అధికారి ఎంఏ.సాజీద్, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి జె.గుణవంత్‌రావు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి టి.సత్యనారాయణ, జిల్లా వైద్యాధికారి జీ.సీ. సుబ్బరాయుడు, జిల్లా పశువైద్యాధికారి డి.సురేష్, జిల్లా పంచాయతి అధికారి ఎస్.గంగాధర్‌గౌడ్, జిల్లా వ్యవసాయ అధికారి కె.అభిమన్యుడు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి డా.ఈ.శంకర్, నీటి పారుదల శాఖ ఈఈ జి.వెంకటరమణ, కాగజ్‌నగర్ ఆర్డీఓ ఎస్. రమేశ్‌బాబు, డీఎస్పీ హబీబ్‌ఖాన్, రెబ్బెన సీఐ మదన్‌లాల్, కౌటాల సీఐ అచ్చేశ్వర్‌రావు, కాగజ్‌నగర్ గ్రామీణ సీఐ ప్రసాద్‌రావు, సిర్పూర్(యు) ఎస్ఐ రామారావు, ఎస్బీ ఎస్ఐలు శ్యాంసుందర్, శివకుమార్, ఎస్పీ కార్యాలయం పీఆర్ఓ మనోహర్‌లు ఉన్నారు.



(వరుసగా) గుణవంత్‌రావు, సత్యనారాయణ, సుబ్బరాయుడు, సురేష్, గంగాధర్‌గౌడ్, అభిమన్యుడు, శంకర్, వెంకటరమణ, రమేశ్‌బాబు



(వరుసగా) హబీబ్‌ఖాన్, మదన్‌లాల్, అచ్చేశ్వర్‌రావు, ప్రసాద్‌రావు, రామారావు, శ్యాంసుందర్, శివకుమార్, మనోహర్

ఆసిఫాబాద్

రేపు వాంకిడిలో భూసమస్యలపై ప్రజా ఫిర్యాదుల విభాగం

వాంకిడి, న్యూస్‌టుడే : ఈ నెల 17న స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సంయుక్త పాలనాధికారి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదుల విభాగం ఏర్పాటు చేయనున్నట్లు తహసీల్దార్ మల్లికార్జున్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి భూసమస్యలపై ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు మండల సర్వ సభ్య సమావేశం

రెబ్బెన, న్యూస్‌టుడే: రెబ్బెన మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం మండల సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సత్యనారాయణ సింగ్ తెలిపారు. ఉదయం 11 గంటలకు జరిగే సమావేశానికి ప్రజా ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.



వాంకిడిలో పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న తహసీల్దార్ మల్లికార్జున్



రెబ్బెన: జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్ బి.రమేష్‌గౌడ్



రెబ్బెనలో జెండాను ఎగుర వేస్తున్న ఎంపీపీ కార్నాథం సంజీవ్‌కుమార్



కెరమెరిలో భారీ జాతీయ జెండాతో ర్యాలీ

ఘనంగా స్వాతంత్ర్య దిన వేడుకలు



కెరమెరిలో వందనం చేస్తున్న తహసీల్దార్ రాజేశ్వరి, నాయకులు, పోలీసులు

వాంకిడి, న్యూస్‌టుడే : మండలంలో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. మండల పరిషత్తు కార్యాలయం ముందు ఎంపీపీ దుర్గం ఆర్తిక, తహసీల్దార్ మల్లికార్జున్, సీఐ శ్రీనివాస్, సీడీపీఓ రెబ్కా, ప్రిన్సిపల్ మాధవరావు, ఏపీఎం మహేష్, ఎస్టీఓ సతీష్, ఎమ్మార్సీలో ఎంఈఓ మానుకుమార్, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ్, తెరాస కార్యాలయంలో అధ్యక్షుడు అజయ్, కాంగ్రెస్ కార్యాలయంలో అధ్యక్షుడు దాదాజీ, సింగిల్ విండో ఛైర్మన్ శంకర్, సర్పంచి విమలాబాయిలు జెండాను ఎగురవేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు వివిధ రకాల వేషధారణలు, విన్యాసాలతో ఊరేగింపు నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఐసీడీఎస్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయాల్లో జెండా ఎగురవేతలో అపశృతి దొర్లింది. జెండా ముడి పడడంతో జెండాపైకి విద్యార్థులను ఎక్కించి తొలగింప జేశారు.

రెబ్బెన: బెల్లంపల్లి ఏరియా సింగరేణి గనులపై మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గోలేటి జీఎం కార్యాలయం, సీఈఆర్‌క్లబ్, సింగరేణి ఉన్నత పాఠశాలలో జీఎం కె.రవిశంకర్, సేవా సమితి కార్యాలయంలో సేవా అధ్యక్షురాలు అనురాధ, ఖైరిగూర, డోర్లి-1, 2, బీపీ ఓసీపీ-2, గోలేటి-1ఏ, స్టోర్, సివిల్, వర్క్‌షాప్, విభాగాల్లో సింగరేణి అధికారులు జెండాలను ఆవిష్కరించారు. గనులలో తెబొగ కాసం ఉపాధ్యక్షుడు ఎన్.సదాశివ్, ఏఐటీయూసీ కార్యదర్శి ఎస్.తిరుపతి, ఆయా పార్టీల జెండాలను జడ్పీటీసీ సభ్యుడు ఆజ్మీర బాబురావు, జగ్గయ్య, నరేందర్, బాలకృష్ణ, జెండాలు ఎగుర వేశారు.

రెబ్బెన మండలం గోలేటిటౌన్‌షిప్‌లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని బెటర్ యూత్ బెటర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విన్నూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ర్యాలీగా బస్టాండ్ వద్దకు వచ్చిన విద్యార్థులు ఇండియా పద క్రమంలో కూర్చొని ఆకట్టుకున్నారు.

రెబ్బెన,: రెబ్బెన మండలంలోని గ్రామాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కార్నాథం సంజీవ్‌కుమార్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బి.రమేష్‌గౌడ్ జెండాను ఆవిష్కరించారు. సీఐ కార్యాలయంలో సీఐ మదన్‌లాల్, పోలీసు స్టేషన్‌లో ఎస్సై కె.నరేష్ కుమార్, పీహెచ్‌సీలో డాక్టర్ నాగమణి, ఎమ్మార్సీలో వెంకటేశ్వర స్వామి, విద్యుత్తు కేంద్రంలో ఏఈ ఇర్ఫాన్ అహ్మద్, సహకార బ్యాంకులో అధ్యక్షుడు గాజుల రవీందర్, ఐకేపీలో అమృత, గ్రంథాలయంలో లైబ్రేరియన్ స్వర్ణలత, పశు వైద్యశాలలో వైద్యాధికారి సాగర్, కస్తూర్బా విద్యాలయంలో ప్రత్యేకాధికారి పద్మ, ప్రభుత్వ కళాశాలలో పిన్సిపల్ ఎన్.శంకర్, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ఆమీర్‌ఉస్మానీ, గోలేటి, రెబ్బెన బ్యాంకులలో అధికారులు, అటవీశాఖ కార్యాలయంలో ఎఫ్ఆర్వో రాజేంద్రప్రసాద్, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉపాధ్యాయురాళ్లు, పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు, పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఆయా పార్టీల జెండాలను నాయకులు ఎగురవేశారు.



వాంకిడిలో విద్యార్థుల విన్యాసం

నార్నూర్: నార్నూర్ మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో మంగళవారం ఘనంగా 71వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గాంధీ కూడలి వద్ద సర్పంచి బాణోత్ గజానంద్‌నాయక్, ఆయా శాఖల కార్యాలయాల్లో తహసీల్దార్ ముంజం సోము, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ రాథోడ్ గోవింద్‌నాయక్, ఐకేపీలో మండల సమాఖ్య అధ్యక్షురాలు కళావతి, ఐసీడీఎస్ కార్యాలయంలో పర్యవేక్షకురాలు ఉమాదేవి, సహకార సంఘం బ్యాంకులో ఛైర్మన్ నాందేవ్ కాంబ్లే, ఆయా పాఠశాలలో ప్రిన్సిపాల్‌లు, ప్రధానుపాధ్యాయులు జాతీయ జెండాలు ఎగురవేసి గౌరవ వందనాలు స్వీకరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు పుష్కర్ రూపావతి, అధికారులు ఎంపీడీఓ భుక్యా శివ్‌లాల్, సూపరింటెండెంట్ సలేంద్ర సుధాకర్, ఏపీఎం గురుచరణ్ సీసీలు రతన్‌సింగ్, ఉత్తమ్, సంతోష్, భూకొలతల అధికారి జాధవ్ సోహన్‌సింగ్, ఎంపీటీసీలు, బి.జాలంసింగ్, సురేష్ ఆడే, ఏఎంసీ డైరేక్టర్ దత్తా ఆడే, ఉపసర్పంచి షేక్ దాదేఅలీ, వీటీడీఏ ఛైర్మన్ దిగాంబర్ ఆడే, నాయకులు సయ్యద్ కాశీం, భాజపా మండలాధ్యక్షుడు ప్రకాష్ చాలూర్కర్, షేక్ అహ్మద్, తెరాస మండలాధ్యక్షుడు హన్మంతు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

కెరమెరి: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో మంగళవారం పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజేశ్వరి, ఠాణాలో ఎస్ఐ సత్యనారాయణ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మాచర్ల గణేష్, అటవీ రేంజ్ కార్యాలయంలో ఎఫ్ఆర్వో మజిరోద్దిన్, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో మల్లయ్య, ఆసుపత్రిలో వైద్యాధికారి సుంకన్న ఆయా పార్టీ కార్యాలయల్లో ఆయా పార్టీ అధ్యక్షులు జెండాను ఆవిష్కరించారు. మండల కేంద్రంలో ఆయా పాఠశాలల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

తిర్యాణి: మండల కేంద్రంతో పాటు మారుమూల గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. మండల పరిషత్తు కార్యాలయం ముందు ఎంపీపీ హనుమాండ్ల లక్ష్మి, తహసీల్దార్ కార్యాలయం ముందు తహసీల్దార్ అమృతసాగర్, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో శంకర్, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ శ్రీనివాస్, జడ్పీ పాఠశాలలో హెచ్ఎం ప్రత్యూష, పశు వైద్యశాలలో వైద్యాధికారి ప్రశాంత్, తిర్యాణి ఆశ్రమ పాఠశాలలో ఇన్‌ఛార్జి హెచ్ఎం నర్సింహ, సింగిల్ విండో కార్యాలయంలో చుంచు శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచి ఆత్రం రత్నుబాయి, వ్యవసాయ కార్యాలయంలో ఏవో తిరుమలేశ్వర్ జెండాలు ఎగుర వేశారు. ఈ సందర్భంగా తిర్యాణి ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఆశ్రమ పాఠశాల నుంచి కుమురం భీం చౌరస్తా, రేంజ్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. భక్తిపాటలు పాడుతూ ఊరేంపు నిర్వహించారు. మండల కేంద్రంలోని అన్ని రాజకీయ పార్టీ నాయకులు, వివిధ సంఘాల నాయకులు జాతీయ జెండ ఎగువ వేశారు.



ర్యాలీ నిర్వహిస్తున్న జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు

సిర్పూర్(యు): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సిర్పూర్(యు), లింగాపూర్ మండల కేంద్రాల్లో ఘనంగా జరుపుకొన్నారు. సిర్పూర్(యు) తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్, మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ అంబుబాయి, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం రామారావు, విద్యుత్తు శాఖ కార్యాలయంలో లైన్‌మెన్ సన్మాన్‌రావు, మండల విద్యావనరుల కార్యాలయంలో ఎంఈవో సుధాకర్, తెలంగాణ మోడల్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సతీస్‌కుమార్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రామరావు, లింగాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బాబుసింగ్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై తిరుపతి జెండా ఎగురవేసి జెండా వందనం చేశారు. సిర్పూర్(యు) మండల కేంద్రంలో స్వాతంత్ర్య సమరయోధులను స్మరిస్తూ కేజీబీవీ విద్యార్థులు జైజవాన్ జైకిసాన్ అంటూ ర్యాలీ నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో విద్యార్థులు అందరిని ఆకట్టుకున్నారు.

జైనూరు: జైనూరు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శంకర్‌గౌడు, ఎంపీడీఓ కార్యాలయంలో మండల అధ్యక్షురాలు కొడప విమల, మేజర్ గ్రామపంచాయతీలో సర్పంచి మెస్రం లక్ష్మణ్, కుమురంభీం చౌరస్తాలో మాజీ జడ్పీటీసీ కొడప విశ్వంబర్, పోలీస్టేషన్‌లో జాదవ్ రాంధన్, పశువైద్యశాలలో డాక్టర్ గోవింద్‌నాయక్, పీహెచ్‌సీలో డాక్టర్ శ్రీనివాస్, మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈఓ జాధవ్ రమేశ్, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీఓ ప్రభావతి, మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఛైర్మన్ కుమ్ర భగవంత్‌రావు, వ్యవసాయ పరపతి సహకార సంఘం కార్యాలయంలో ఛైర్మన్ జాహెద్‌ఖాన్, కిరాణ మార్చెంట్ అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షుడు బతానే గోపాల్, డీసీసీబీ బ్యాంకులో మేనేజర్ శ్రీనివాస్, ఎస్‌బీఐ బ్యాంకులో మేనేజర్ సోమేశ్వర్‌రావు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ సత్యనారాయణ, మార్లవాయి ప్రభుత్వ ఆశ్రమోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు దుర్వదేవుషా, రాశిమెట్టలో పార్వతి, జైనూరులో సోనేరావు, పొచ్చంలొద్దిలో బలిరాం, పట్నాపూర్‌లో పర్శురాం, గౌరిలో ఖమ్ము త్రివర్ణ పతకాలను ఎగురవేశారు.



తిర్యాణిలో జెండాను ఎగుర వేస్తున్న ఎంపీపీ హనుమాండ్ల లక్ష్మి



తిర్యాణిలో తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న అమృతసాగర్



సిర్పూర్(యు): జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్



తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న తహసీల్దార్, అధికారులు, ప్రజాప్రతినిధులు

నేడు పాసిగాం, జక్కులపల్లెలో పట్టాదారు సర్వే

రెబ్బెన, న్యూస్‌టుడే: రెబ్బెన మండలంలోని పాసిగాం, జక్కులపల్లె రెవెన్యూ గ్రామాల్లో బుధవారం ఇంటింటికి పట్టాదారు సర్వే నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ బి.రమేష్‌గౌడ్ తెలిపారు. రెండు గ్రామాల్లో ఈ నెల 18 వరకు సర్వే కొనసాగుతుందన్నారు. గ్రామంలో భూములు ఉండి, ఇతర ప్రాంతాల్లో పట్టాదారు ఉన్న వారు కూడా వచ్చి ఇంటింటికి నిర్వహించే సర్వేలో వీఆర్వోలకు పట్టాపాసు పుస్తకం వివరాలు చెప్పాలని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

ఆసిఫాబాద్

ఉత్సాహంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

వాంకిడి, న్యూస్‌టుడే: మండలంలోని ఇంధానిలో మంగళవారం కృష్ణాష్టమిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక విఠల్ రుకుంబాయి మందిరం ఆవరణలో నవ చైతన్య యువ సూర్యకిరణం యువజన సంఘం ఆధ్వర్యంలో ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్తంభంపై చేసిన బహుమతిని



చిన్ని కృష్ణులతో ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

అందుకోవటానికి పోటీ పడ్డారు. అనంతరం గెలుపొందిన యువకులకు రూ.2 వేల నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు శ్రీకాంత్, మారుతి, గ్రామ పెద్దలు లక్ష్మణ్, నగేష్ గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో మంగళవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాసవీక్లబ్, ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాలకృష్ణులు, గోపికల వేషధారణతో చిన్నారులు అలరించారు. ఉట్టికొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉత్తమ చిన్నికృష్ణుడుగా నిషాంత్ ఎంపికయ్యాడు. వాసవీక్లబ్, ఆర్యవైశ్య సంఘం వారు ఉత్తమ బాలకృష్ణునితో పాటు పాల్గొన్న బాలలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవీక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ముక్తావిలాస్, కొడిపాక రవీందర్, కోశాధికారి గుండ సతీష్, జోన్ ఛైర్ పర్సన్ గుండ ప్రమోద్, ఆర్య వైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు చిలువేరు వెంకటేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు గుండా బాలేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుల గంధం శ్రీనివాస్, ఎస్‌బీహెచ్ మేనేజర్ కృష్ణమాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కెరమెరి: మండలంలోని ప్రజలు మంగళవారం ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలను జరుపుకొన్నారు. ఈ సందర్భంగా అర్చకుడు కులకర్ణి బాబుదేవ్ ఆధ్వర్యంలో భక్తులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులు తీర్చుకున్నారు. మహిళలు సంప్రదాయ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. రాత్రంతా భజన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

జైనూరు: శ్రీ కృష్ణాష్టమి వేడుకలు రెండో రోజు మండలంలో కనుల పండువగా జరిగాయి. మంగళవారం దహి ఉట్టి కొట్టె కార్యక్రమంతో వైభవంగా ముగిశాయి. మండలంలోని వివిధ గిరిజన గ్రామాలతో పాటు మండల కేంద్రంలోని పవర్‌హౌజ్‌కాలనీ, శివాజీనగర్‌లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉట్టి కొట్టడానికి యువత పోటీపడ్డారు.

రెబ్బెన: రెబ్బెన మండలంలో మంగళవారం ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. గోలేటిలోని కోదండ రామాలయం, గోలేటి గ్రామంలోని హనుమాన్ మందిర్ వద్ద, నవేగాం గ్రామంలో ఉట్టికొట్టే కార్యక్రమాలు కనులపండువగా నిర్వహించారు. వేడుకల్లో ఉట్టి కొట్టేందుకు యువకులు, పిల్లలు పోటా పోటీగా పాల్గొన్నారు.



కెరమెరిలో హారతి పడుతున్న భక్తులు

బంబార హనుమాన్ మందిరంలో అన్నదానం

వాంకిడి: మండలంలోని బంబార హనుమాన్ మందిరంలో శ్రావణ సోమవారం సందర్భంగా ఏర్పాటు చేసిన ఎక్కాహం మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా నిర్వాహకులు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని తీర్థ, ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు వినోద్, సర్పంచి అప్పాల సంతోష్ పాల్గొన్నారు.



గోలేటిలో ఉట్టి కొడుతున్న యువకులు

నేడు పాసిగాం, జక్కులపల్లెలో పట్టాదారు సర్వే

రెబ్బెన, న్యూస్‌టుడే : రెబ్బెన మండలంలోని పాసిగాం, జక్కులపల్లె రెవెన్యూ గ్రామాల్లో బుధవారం ఇంటింటికి పట్టాదారు సర్వే నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ బి.రమేష్ గౌడ్ తెలిపారు. రెండు గ్రామాల్లో ఈ నెల 18 వరకు సర్వే కొనసాగుతుందన్నారు. గ్రామంలో భూములు ఉండి, ఇతర ప్రాంతాల్లో పట్టాదారు ఉన్న వారు కూడా వచ్చి ఇంటింటికి నిర్వహించే సర్వేలో వీఆర్వోలకు పట్టాపాసు పుస్తకం వివరాలు చెప్పాలని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.



విద్యార్థి శ్రీనివాస్‌కు నగదు అందజేస్తున్న తహసీల్దార్ రమేష్‌గౌడ్

చెక్కుల అందజేత

రెబ్బెన, న్యూస్‌టుడే: రెబ్బెన మండలం తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం బండారి ఫణికుమార్ స్మారక సహాయక సేవా ఆధ్వర్యంలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు అందజేశారు. 2016-17 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన లెండుగురే శ్రీనివాస్, దుర్గం స్వప్న, ఎం.మానసకు రూ.2,500ల చొప్పున చెక్కులను ఎంపీపీ కార్నాథం సంజీవ్‌కుమార్, జడ్పీటీసీ సభ్యుడు అజ్మీర బాబురావు, తహసీల్దార్ బండారి రమేష్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను నగదు అందజేసి ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి సామాజిక సేవాభావంతో విద్యార్థులను చదువుకునేందుకు ప్రోత్సహించి, ఆర్థికంగా ఆదుకున్న వాళ్లవుతారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పెసరు వెంకటమ్మ, మార్కెటు కమిటీ ఉపాధ్యక్షుడు కుందారపు శంకరమ్మ, వైఎస్ ఎంపీపీ గొడిసెల రేణుక, వీఆర్వోలు ధోనీ బాపు, ఓమ్‌లాల్, మల్లేష్ పాల్గొన్నారు.



శ్రీకృష్ణ మందిరంలో ప్రత్యేక పూజలు చేస్తున్న న్యాయమూర్తి అజయ్‌కుమార్ జాదవ్

ఆధ్యాత్మికంతోనే మనశ్శాంతి

మెట్‌పల్లి కోర్టు న్యాయమూర్తి అజయ్‌కుమార్ జాదవ్

నార్నూర్, న్యూస్‌టుడే: మనిషికి జీవితంలో అధ్యాత్మికంతోనే మనశ్శాంతి కలుగుతుందని మెట్‌పల్లి కోర్టు న్యాయమూర్తి అజయ్‌కుమార్ జాదవ్ హితువు పలికారు. ఆయన మంగళవారం మండలంలోని నాగల్‌కొండ గ్రామంలో శ్రీకృష్ణాష్టమి సందర్భంగా శ్రీగోపాలకృష్ణ మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మనిషికి నిత్యం తమతమ పనుల్లోనే తీరిక లేక ఉండడం సహజమన్నారు. అలసటను తీర్చేందుకు ధ్యానం, అధ్యాత్మికం అవసరమన్నారు. కార్యక్రమంలో గరీబ్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు న్యాయవాది జగన్ బాణోత్, జిల్లా అధ్యక్షుడు రాఠోడ్ గణేష్, జితేందర్, దేవిదాస్, గుణవంత్‌రావు, నాజమ్, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

విలీనం ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలి

జైనూరు, న్యూస్‌టుడే : రెవెన్యూ వ్యవస్థకు మూలమైన వీఆర్ఏ, వీఆర్ఓ వ్యవస్థను వ్యవసాయ శాఖలో విలీనం చేసే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని రెవెన్యూ సంఘం జిల్లా కార్యదర్శి వెడ్మ భుజంగ్‌రావు పేర్కొన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న సాగు భూముల ప్రక్షాళన కార్యక్రమం హర్షించదగ్గ విషయమైనప్పటికీ జిల్లాల విభజన అనంతరం పరిపాలన ప్రజలకు చేరవవుతున్న క్రమంలో ఇలాంటి అనాలోచిత చర్యలు తీసుకోవడం సరికాదన్నారు. వేలాది మంది ఉపాధి పొందుతున్న రెవెన్యూ రంగాన్ని మరో విభాగంలో విలీనం చేస్తే సహించబోమన్నారు. ఈ సమావేశంలో వీఆర్వోలు శంకర్, దమోదర్, పార్వతి, మీరాబాయి తదితరలు పాల్గొన్నారు.

అంబేడ్కర్, అన్నాభావు సాఠే భవన నిర్మాణాలకు భూదానం

గాదిగూడ (నార్నూర్), న్యూస్‌టుడే : గాదిగూడ మండల కేంద్రంలో డా.అంబేడ్కర్, సాహిత్య సమ్రాట్ అన్నాభావు సాఠే భవన నిర్మాణాలకు సొంత పట్టా భూమి నుంచి అర ఎకరం(20 గుంటలు) భూమిని దాత ఆడ రాజు దానంగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆడ రాజు దళిత సమాజ నాయకులకు మంగళవారం భూమిని దానంగా లిఖితపూర్వకంగా ఇచ్చారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తరతరాలుగా ఆదివాసులతోనే కలిసి మెలిసి మా సంస్కృతి ఆచారాలనే అనుసరిస్తూ జీవితాలు గడుపుతున్నారన్నారు. దళిత సమాజ మహనీయుల స్మారకార్థం ఈ భూమిని దానంగా ఇవ్వడం గర్వంగా ఉందన్నారు. సమాజ నాయకులు, గ్రామస్థులు రాజును అభినందించారు. ఈ కార్యక్రమంలో దళిత వివిధ సంఘాల నాయకులు సమాజ అధ్యక్షుడు అనిల్ మోటేరావు, శివాజీ, గణపత్ అంపల్లె, దిగాంబర్ కోటంబే, సిద్ధార్థ్ కోటంబే, బారిక్‌రావు, లక్ష్మన్ భట్లాడే, ఝూడే రవి, రాజ్‌పంగే విష్ణు, సదానంద్ తదితరులు పాల్గొన్నారు.



గాదిగూడలో డా.అంబేడ్కర్, అన్నాభావుసాఠే భవనాలకు భూదానం చేస్తున్న ఆడ రాజు



తాడిహత్నూర్ ఆశ్రమంలో భోజన వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఏటీడబ్ల్యూఓ సత్యవతి



పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు

కార్మికులకు అండగా ఉంటాం

ఆసిఫాబాద్, న్యూస్‌టుడే : కార్మికులకు అండగా ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తామని మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆత్రం సక్కు పేర్కొన్నారు. మంగళవారం ఆసిఫాబాద్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపరితల గనుల్లో పొరుగు సేవల పద్ధతిలో పని చేస్తున్న డ్రైవర్లు, ఆపరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువాను కప్పి ఆహ్వానించారు. కార్మికులు మాజీ ఎమ్మెల్యేను, సంఘం గౌరవ అధ్యక్షుడు, డీసీసీ ప్రధానకార్యదర్శి విశ్వప్రసాద్‌రావు, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు బాలేశ్వర్‌గౌడ్‌లను సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చిట్ల నారాయణ, సర్పంచి పోచ్చయ్య, నాయకులు మంగ, ఎత్తేశ్యాం, అసద్, శైలెందర్, తన్ను, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత అంబులెన్స్ సర్వీసు ప్రారంభం

సిర్పూర్(యు) న్యూస్‌టుడే : మారుమూల గిరిజన ప్రాంతంలో గిరిజనులు అత్యవసర సమయంలో ఆసుపత్రికి చేరుకోక మృత్యువాత పడటం చూసి ఎస్ఐ రామారావు మంగళవారం మండల కేంద్రంలో ఉచిత అంబులెన్సు సర్వీసును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవార్ స్వచ్ఛంద సంస్థ కరీంనగర్ వారితో గిరిజన ప్రాంతంలో అంబులెన్స్ అవసరం గురించి వారితో చర్చించగా వారు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చినందుకు ఆ సంస్థ ప్రతినిధులు రమేష్, రత్నాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఉచిత సర్వీసులు అందించే అంబులెన్సుకు కొబ్బరి కాయలు కొట్టి సర్వీసులు ప్రారంభించారు. మండల ప్రజాప్రతినిధులు భగవంత్‌రావు, ముగలయ్య, పొల్లాజీ, ఖలీల్ గ్రామస్తులు భీమన్న, మన్సూర్, నాగోరావు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



ఉచిత అంబులెన్స్ సర్వీసును ప్రారంభిస్తున్న ఎస్ఐ రామారావు, గ్రామస్థులు

విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం ఇవ్వాలి

నార్నూర్, న్యూస్‌టుడే: గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన భోజనాన్ని అందించాలని ఏటీడబ్ల్యూఓ సత్యవతి సూచించారు. ఆమె మంగళవారం మండలంలోని తాడిహత్నూర్ గిరిజన బాలుర, జామ్‌డా బాలికల ఆశ్రమ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా తాడిహత్నూర్ హెచ్‌డబ్ల్యూఓ అమిత్‌కుమార్ చౌహాన్‌తో మాట్లాడుతూ పిల్లల హాజరు, విద్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. తాడిహత్నూర్, జామ్‌డా ఆశ్రమాల్లో విద్యా ప్రమాణాలు, భోజనం, వాతావరణం బాగుందని సంతృప్తిని వ్యక్తం చేశారు. వర్షాలు పడుతున్నాయి మొక్కలు నాటాలని సూచించారు.

మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ఎస్‌బీఐ ఖాతా ఉండాలి

తిర్యాణి, న్యూస్‌టుడే : తిర్యాణి మండలంలోని మధ్యాహ్న భోజన నిర్వహకులు ఎస్‌బీఐ ఖాతా లేని వారు నూతనంగా ఖాతా కలిగి ఉండాలని ఎంఈవో ఎన్.శంకర్ తెలిపారు. బ్యాంకు ఖాతా నకలు ఎంఈవో కార్యాలయంలో అందజేయాలని వచ్చే బిల్లు ఈ బ్యాంకు ఖాతాలోనే జమ చేయడం జరుతుందని, లేకుంటే బిల్ల చెల్లించడం జరగదని ఆయన పేర్కొన్నారు.

అంబరాన్నంటిన స్వాతంత్ర్య సంబరాలు

ఆసిఫాబాద్ అర్బన్, న్యూస్‌టుడే : కుమురం భీం జిల్లా కేంద్రంలో 71వ స్వాతంత్ర్య వేడుకలు స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి. శాసన మండలి ఛైర్మన్ కనకమామిడి స్వామి గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని త్రివర్ణ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పోలీసు జాగిలం ముఖ్య అతిథికి పుష్పగుచ్ఛాన్ని అందించి, వందన సమర్పన చేసిన ప్రదర్శన సభికులను అమితంగా ఆకట్టుకుంది. ముఖ్య అతిథి స్వామిగౌడ్ జిల్లా పాలనాధికారి ఎం.చంపాలాల్, ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్‌లు ప్రత్యేక వాహనంపై పోలీసు కవాతును పరిశీలించి గౌరవ వందనం స్వీకరించారు. ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవ లక్ష్మి, సిర్పూరు శాసన సభ్యులు కోనేరు కోనప్ప, జిల్లా అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 14 పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు



గౌరవ వందనం స్వీకరిస్తున్న మండలి ఛైర్మన్ స్వామిగౌడ్

★ ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు



తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రదర్శన

ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు కార్యక్రమానికే ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సుమారు 700ల మంది విద్యార్థులు దేశభక్తి, తెలంగాణ పండగలు, శాస్త్రీయ, జానపద గీతాలపై తగిన వేషధారణతో చేసిన నృత్యాలు, విన్యాసాలు అతిథులను సైతం అమితంగా ఆకట్టుకున్నాయి. ఆద్యంతం ఆసక్తికరంగా వీక్షించి చప్పట్లతో ప్రోత్సహించారు. జిల్లా పాలనాధికారి స్వయంగా స్వరకల్పన చేసిన 'జయహో నవ చేతనమా.. జన చేతన నర్తనమా..' అనే పాటపై కస్తూర్బా పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యం కేరింతలు కొట్టించింది. ఈ పాఠశాల విద్యార్థులతో పాటు తెలంగాణ ఆదర్శ పాఠశాల, సెయింట్‌మేరీ పాఠశాల, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఉత్తమ ప్రదర్శనలుగా నిలిచాయి. జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన భిన్నత్వంలో ఏకత్వం సందేశాత్మక ప్రదర్శన అందరిని ఆలోచింపజేసింది. జడ్పీ బాలికలు, సరస్వతి శిశుమందిర్, గిరిజన బాలికల గురుకుల విద్యాలయం, గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల, పోస్టు మెట్రిక్ వసతిగృహ విద్యార్థినులు, మైనారిటీ గురుకుల, వాసవి విద్యా మందిర్ విద్యార్థుల నృత్య ప్రదర్శనలు కనువిందు చేశాయి. జిల్లాలోని వివిధ మండలాల అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, జిల్లా కేంద్రంలోని ప్రముఖులు, వ్యాపారులు, ఉద్యోగులు, ప్రజలు స్వాతంత్ర్య సంబరాలను వీక్షించేందుకు తరలి రావడంతో సభాప్రాంగణం కిక్కిరిసి పోయింది.

ఆదివాసీలతో మమేకమైతేనే సేవలకు సార్థకత

ఎట్‌హోం కార్యక్రమంలో జిల్లా పాలనాధికారి చంపాలాల్

ఆసిఫాబాద్ అర్బన్, న్యూస్‌టుడే : కుమురం భీం జిల్లా ఏర్పాటుతో అత్యంత వెనుకబడిన ఆదివాసీ ప్రాంతంలో సేవ చేసే అవకాశం లభించిందని జిల్లా పాలనాధికారి చంపాలాల్ అన్నారు. స్వాతంత్ర్య వేడుకల ముగింపు సందర్భంగా మంగళవారం సాయంత్రం పాలనా ప్రాంగణంలో నిర్వహించిన ఎట్‌హోమ్ కార్యక్రమంలో ఆయన ఉద్వేగభరితమైన ప్రసంగం చేశారు. రాజధానికి చాలా దూరం ప్రాంతమైనందున తనకు ఇక్కడ పోస్టింగ్ ఇచ్చిన సమయంలో ఒకింత ప్రతికూలంగా ఆలోచించానన్నారు. అయితే ఇక్కడి వచ్చాక దుర్భర జీవనం గడుపుతున్న ఆదివాసీలకు, వారి సంస్కృతికి దగ్గరై సేవలందించడంలో సంతృప్తి మిగులుతోందని తెలిపారు. పాలనాధికారి పల్లె నిద్ర కార్యక్రమం ద్వారా గిరిజన పల్లెల్లో తీరని చిన్నచిన్న సమస్యల్ని అప్పటికప్పుడే పరిష్కరించడంతో వారి సంతోషానికి అవధుల్లేవన్నారు. జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం సంపూర్ణ సహకారాన్ని అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్, స్థానిక శాసన సభ్యురాలు కోవ లక్ష్మిలు పాలనాధికారి చంపాలాల్ దంపతులను ఘనంగా సత్కరించారు. జిల్లా పాలనాధికారిగా చంపాలాల్ సేవల్ని కొనియాడారు. జిల్లాలో ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారని కితాబునిచ్చారు. ముఖ్యమంత్రి చలవతో అడ్డంకులను ఎదిరించి చివరి జిల్లాగా కుమురం భీం జిల్లాను సాధించుకున్నామని తెలిపారు. జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనేతరులకు పట్టా ధ్రువపత్రాలు ఇప్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు యాదవరావు, సంయుక్త పాలనాధికారి అశోక్ కుమార్, సీపీవో కృష్ణయ్య, డీఆర్‌డీవో శంకర్, ఏఎంసీ అధ్యక్షులు గంధం శ్రీనివాస్, జెడ్పీటీసీ సభ్యులు అరిగెల నాగేశ్వర్‌రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, ప్రముఖులు పాల్గొన్నారు.



పాలనాధికారి చంపాలాల్ దంపతులను సత్కరిస్తున్న ఎమ్మెల్సీ సతీష్‌కుమార్, ఎమ్మెల్యే కోవ లక్ష్మి

తండాల్లో ఘనంగా తీజ్ ముగింపు ఉత్సవాలు

కెరమెరి, న్యూస్‌టుడే : తండాల్లో తీజ్ ముగింపు ఉత్సవాలను మంగళవారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా తొమ్మిది రోజులపాటు ఎంతో పవిత్రంగా ఉపవాసాలు ఉంటూ పెంచిన తీజ్(గోధుమ నారు)ను యువతులు కులదేవతలైన జంగదాంబ దేవి, సేవాలాల్ మహరాజ్‌లకు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు సంప్రదాయం ప్రకారం గోధుమ నారు తెంపి పెద్దల తలపాకలో పెట్టి శుభకాంక్షలు తెలిపారు. రోజంత గ్రామ పెద్ద(నాయక్) ఇంట్లో సంప్రదాయ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ సమీపంలో వాగులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామస్థులు, యువతలు పాల్గొన్నారు.



అనార్‌పల్లిలో తీజ్‌తో యువతులు



తుమ్మగూడలో..



చందుగూడలో..



పురస్కార గ్రహీతను సన్మానిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కనక యాదవ్‌రావు, రాశిమెట్ట పాఠశాల సిబ్బంది

సంక్షేమ ఫలాల సద్వినియోగంతోనే ప్రగతి

జైనూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేస్తేనే ప్రగతి సాధ్యమవుతుందని జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ కనక యాదవ్‌రావు అన్నారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆయన మండలంలోని రాశిమెట్ట గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమోన్నత పాఠశాల, మండల కేంద్రంలోని గ్లోబల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అంతకు ముందు పాఠశాల యాజమాన్యం జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ కనక యాదవ్‌రావు దంపతులను శాలువాతో సత్కారించింది. కాగా అదే పాఠశాలలో సీఆర్టీగా విధులు నిర్వర్తిస్తూ సామాజిక సేవలో చురుకైన పాత్ర పోషిస్తునందుకు ఇటీవల రాష్ట్ర స్థాయిలో కుమురంభీం పురస్కారం అందుకున్న కనక అంబాజీరావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పార్వతి, ఎస్ఈఆర్పీ దుర్వ గంగారం, ఉపాధ్యాయులు రమణ, పోశుబాయి, మీనా తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి దిశగా.. అడుగులు

(మొదటిపేజీ తరువాయి)

శాసనమండలి అధ్యక్షులు చదివి వినిపించారు. భూగర్భ జలాలను పెంచి రైతులను ఆదుకోవాలన్న ఉద్దేశంతో మిషన్ కాకతీయ కింద 372 చెరువు పునరుద్ధ పనులకు 299 పూర్తి చేశామన్నారు. ఇందుకు ఇప్పటికి రూ.51.64 కోట్లు వెచ్చించారని, ఇవే కాకుండా వట్టివాగు, చెలిమెల వాగు జలాశయాల ఆధునికీకరణ కోసం రూ.120 కోట్లతో ప్రతిపాదనలు పంపించామన్నారు. శుద్ధమైన తాగు నీటిని ఇంటింటికి అందించే లక్ష్యంతో మిషన్ భగీరథ కార్యక్రమం చురుగ్గా సాగుతుందన్నారు. దీంతో 1111 ఆవాసాలకు రూ.214 కోట్లతో పనులు జరుగుతున్నాయన్నారు. వీటితో 905 ట్యాంకులు 1299 కి.మీ మేరకు పైప్‌లైన్ నిర్మాణ పనులతో పాటు అంతర్జాల సౌకర్యం కల్పించేందుకు కూడా ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం రాయితీ విత్తనాలు, యాంత్రీకరణ కింద రాయితీ పరికరాలను ఇస్తామన్నారు. 2620 యూనిట్లు వివిధ రకాల పరికరాల కోసం రూ.836 లక్షలు కేటాయించామన్నారు. మట్టి పరీక్షల కోసం 25 మినీ భూసార పరీక్ష ప్రయోగశాలలు ఏర్పాటు చేశామన్నారు. ఆత్మ ఆధ్వర్యంలో రూ.93.412 లక్షలతో 418 వివిధ రకాల కార్యక్రమాల నిర్వహణకు ప్రతిపాదించామన్నారు. ఉద్యాన పంటలు, తక్కువ నీటి వినియోగం కోసం జిల్లా ఏర్పడినప్పటి నుంచి 32 మంది రైతులకు 40.15 హెక్టార్లలో బిందు సేద్యం, సిర్పూర్(టి)లో రూ.33.76 లక్షల వ్యయంతో ఎకరంలో పాలిహౌజ్ నిర్మాణం చేపట్టామన్నారు. పట్టు పరిశ్రమలో ఈ సారి 10 లక్షల దసలి పట్టు గూళ్ల ఉత్పత్తికి ప్రణాళికలు రూపొందించారన్నారు. యాదవులు, గొల్లకుర్మల ఆర్థికాభివృద్ధి కోసం మొదటి విడతలో జిల్లాలో 2227 మంది లబ్ధిదారులకు 75 శాతం రాయితీతో గొర్రెల(20+1) పంపిణీకి ఏర్పాట్లు చేశారన్నారు. వీటిలో ఇప్పటి వరకు 821 మందికి రూ.9.11 కోట్ల విలువ చేసే గొర్రెల యూనిట్లను పంపిణీ చేశామన్నారు.

వీటి మేత కోసం రూ.4 లక్షల విలువైన 10.12 మెట్రిక్ టన్నుల పశుగ్రాస విత్తనాలను 25 శాతం రాయితీతో అందించబోతున్నట్లు తెలిపారు. మత్స్యకారుల సంక్షేమానికి 2017-18 సంవత్సరానికి 195 చెరువులు, 4 జలాశయాలు, పెద్ద చెరువులలో రూ.84.56 లక్షల విలువైన 1.04 కోట్ల చేప పిల్లల విడుదలకు సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. ఇంటిగ్రేటెడ్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ పథకం కింద రెండేళ్లలో జిల్లాలో మత్స్యకారులు, మత్స్య సంపద అభివృద్ధి కోసం రూ.27.96 కోట్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. వీటితో 75 శాతం రాయితీతో మత్స్యకారులకు రెండు, నాలుగు చక్రాల వాహనాలు, వలలు, మార్కెట్ నిర్మాణాలకు వెచ్చిస్తామన్నారు. పేదలకు ఉపాధి కల్పించడంతో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, నీటి సంరక్షణ, పారిశుధ్య రహితం వంటివి గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా చేపడుతున్నారన్నారు. 70,740 కుటుంబాలకు ఉపాధి పనులు కల్పిస్తున్నారన్నారు. జిల్లాలో ఈ పథకం కింద 13,867 ఇంకుడు గుంతలు, 1055 ఫారం పాండ్‌లు, 5649 వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు జరిగాయన్నారు. సీసీ రహదారుల నిర్మాణాలకు రూ.18.94 కోట్లు, ప్రధాన మంత్రి కృషి సంచాయ్ యోజన కింద జిల్లాకు 11 ప్రాజెక్టులకు రూ.37.33 కోట్లు మంజూరు కాగా రూ.18.90 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఆరోగ్య సంరక్షణ, వ్యాధుల నివారణ కోసం జిల్లాలో 18 పీహెచ్‌సీలు, 4 సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ఒక ప్రాంతీయ ఆసుపత్రి, రెండు పట్టణ ఆరోగ్య కేంద్రాలు, 107 ఆరోగ్య ఉప కేంద్రాలు పని చేస్తున్నాయన్నారు. మలేరియా నివారణకు 59,200 దోమ తెరలను ఏజెన్సీ ప్రాంత పేదలకు పంపిణీ చేశామన్నారు. ఈ ఏడాది జులై 31 వరకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో 433 కాన్పులు జరగగా 418 మందికి కేసీఆర్ కిట్లను పంపిణీ చేశారన్నారు. హరిత హారంలో జిల్లాలో 1.10 కోట్ల మొక్కలు నాటే లక్ష్యం కాగా ఇప్పటికి డీఆర్‌డీఏ, అటవీశాఖ, వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా 59.29 లక్షల మొక్కలు నాటినట్లు పేర్కొన్నారు. పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాల ప్రోత్సాహానికి జిల్లా ఏర్పడినప్పటి నుంచి కళ్యాణ లక్ష్మి కింద 2556 దరఖాస్తులు రాగా 1637 మంది లబ్ధిదారులకు రూ. 84,375, షాదిముబారక్ కింద 561 దరఖాస్తులు రాగా వీటిలో 429 మందికి రూ.22,576 పంపిణీ చేశామన్నారు.

పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో పీఎంజీఎస్వై కింద 81 పనులకు 84.60 కోట్లు మంజూరు కాగా వీటిలో 61 పనులు పూర్తి అయ్యాయన్నారు. ఇతర పథకం కింద రూ.14.31 కోట్లతో 7 వంతెనలు మంజూరు కాగా వీటిలో మూడు పూర్తి కాగా నాలుగు పురుగతిలో ఉన్నాయన్నారు. పేదల విద్యాభివృద్ధికి 1233 ఉన్నత, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు విద్యనందిస్తున్నాయన్నారు. ఇందులో 81,875 మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. మధ్యాహ్న భోజనం, రెండు జతల దుస్తులు, పాఠ్య పుస్తకాలు ఉచితంగా పంపిణీ జరుగుతున్నాయన్నారు. పది పరీక్షల్లో 78.4 శాతం ఉత్తీర్ణత సాధించామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళా శిశు సంక్షేమం, వికలాంగులు, వయోవృద్ధులు, పౌర సరఫరాలు, కార్మిక, మార్కెటింగ్, ఉపాధి కల్పన, రోడ్డు రవాణ, శాంతి భద్రతలు, ఆబ్కారీ శాఖలు చేపట్టే కార్యక్రమాలు, ప్రగతిపై చదివి వినిపించారు.

ఇక 'స్వచ్ఛ' కాగజ్‌నగర్

(మొదటిపేజీ తరువాయి)

ట్యాగింగ్ విధానంలో బిల్లు చెల్లింపునకు స్వీకారం చుట్టింది. లబ్ధిదారుడు మొదటి విడత నిర్మాణాలు పూర్తి చేసుకుంటే రూ.6 వేలు, రెండో విడతలో నిర్మాణాలు పూర్తయితే మరో రూ.6 వేల చొప్పున మొత్తం రూ.12 వేలు చెల్లించనుంది. ఈ బిల్లును సైతం నేరుగా లబ్ధిదారుడి బ్యాంకు ఖాతాల్లోనే జమ చేయనున్నారు. రెండ్రోజులుగా కాగజ్‌నగర్, బెల్లంపల్లి, మందమర్రి బల్దియాల అధికారుల ఆధ్వర్యంలో పట్టణంలో పర్యటిస్తూ మరుగుదొడ్డి లక్ష్యం నెరవేర్చేందుకు కృషి చేసి సఫలీకృతులయ్యారు. ప్రస్తుతం మరో 50 నుంచి 60 మరుగుదొడ్డి నిర్మాణాలు సైతం పురోగతిలో ఉండగానే అధికారులు స్వచ్ఛ కాగజ్‌నగర్‌గా ప్రకటించిన విషయం తెలిసిందే.



నిర్మాణం చివరి దిశలో ఉన్న మరుగుదొడ్డి

అభ్యంతరాల స్వీకరణ

పట్టణాల్లో బహిరంగ మల, మూత్ర విసర్జనతో వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది. ప్రతి ఇంటికి మరుగుదొడ్డితో పాటు సెప్టిక్ ట్యాంకు ఉంటేనే ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయనున్నారు. లేని పక్షంలో ఆ ఇంటికి మంజూరయ్యే సంక్షేమ పథకాలను నిలిపివేయనున్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నవి.. నిర్మాణంలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 28వ తేదీలోపు స్వీకరించి, వాటిని కూడా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోనున్నారు.

ఎస్పీఎం క్వార్టర్ల పరిస్థితి ఏమిటి..?

పట్టణంలోని సిర్పూరు కాగితం మిల్లు(ఎస్పీఎం) కార్మికులు, స్టాఫ్ ఉద్యోగుల కోసం 1650 క్వార్టర్లున్నాయి. మిల్లు పరిధిలోని నిర్మించిన కేవలం కొన్ని క్వార్టర్లకు మాత్రమే మరుగుదొడ్డి, సెప్టిక్ ట్యాంకులుండగా, కార్మికులు నివసించే క్వార్టర్లకు మరుగుదొడ్డి ఉన్నప్పటికీ సెప్టిక్ ట్యాంకులు లేకపోవడంతో మలమూత్రాన్ని సమీపంలోని మురుగు కాలువలోకి వదిలి వేస్తుంటారు. దీంతో సమీపంలోని కాలనీవాసులు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. ప్రస్తుతం మిల్లు మూతపడినందున ఈ క్వార్టర్ల యాజమాన్యం పరిధిలోనే ఉన్నాయి. దీంతో బల్దియా అధికారులు సైతం సంబంధిత యాజమాన్యంపై ఏలాంటి చర్యలు తీసుకునే అవకాశం లేకుండా పోతుంది. బల్దియా అధికారులు క్వార్టర్లలో నివసించే కార్మికులకు మరుగుదొడ్డి నిర్మాణాలపై అవగాహన కల్పించి, నిర్మించుకునేలా చర్యలు తీసుకుంటే ఈ సమస్య కూడా తీరిపోనుంది.

వందశాతం నిర్మాణాలు పూర్తి

- తిరుపతి, కమిషనర్

స్థానిక పురపాలక సంఘం పరిధిలోని వందశాతం మరుగుదొడ్డి నిర్మాణానికి అందరి సహకారంతో చర్యలు తీసుకున్నాం. స్వచ్ఛ కాగజ్‌నగర్‌గా ప్రాథమిక ప్రకటన జారీ చేశాం. ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 28వ తేదీలోపు అభ్యంతరాలను స్వీకరిస్తాం. వాటిని సైతం పరిశీలించి, పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం.

'మహిళా సంక్షేమానికి పాటుపడుతున్నాం'

శాంతినగర్, న్యూస్‌టుడే: రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వం మహిళల సంక్షేమాన్ని కాంక్షించి అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలుచేస్తోందని మంత్రి జోగు రామన్న అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గజిటెడ్ నెం.1 పాఠశాల ప్రాంతంలో ఏర్పాటుచేసిన మహిళా సంక్షేమ సొసైటీ కార్యాలయాన్ని ప్రారంభించారు. రాజ్యాంగ నిర్మాత, మొదటగా అంబేద్కర్, సావిత్రిబాయిపూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా ఒంటరిమహిళల కోసం రూ.1000 పింఛన్ అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే చెందుతుందన్నారు. మహిళ గర్భవతి అయినప్పటి నుంచి డెలివరీ అయ్యేవరకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా వారికి కేసీఆర్ కిట్‌ను అందించి తల్లితో పాటు బిడ్డను సంరక్షించటం జరుగుతుందన్నారు. ప్రతి మహిళా గ్రూపులకు రుణాలను అందించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ ఆర్గనైజర్ కస్తాల ప్రేమల, మున్సిపల్ ఛైర్‌పర్సన్ రంగినేని మనీష, మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఆరె రాజన్న, తెరాస రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణగౌడ్, సొసైటీ అధ్యక్షురాలు శోభ, తెరాస నాయకులు, మహిళలు పాల్గొన్నారు.


ఆదిలాబాద్‌లో ప్రజాప్రతినిధులు, చిన్నారులతో మంత్రి జోగు రామన్న, పాలనాధికారి బుద్ధప్రకాశ్ ఎం.జ్యోతి, జడ్పీ ఛైర్‌పర్సన్ శోభారాణి, ఎమ్మెల్యే బాపురావు


ఆసిఫాబాద్: లబ్ధిదారునికి ఆటో పంపిణీ చేస్తున్న శాసన మండలి ఛైర్మన్ స్వామిగౌడ్, పాలనాధికారి చంపాలాల్, ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, కోనప్ప


నిర్మల్‌లో గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి ఐకేరెడ్డి, అధికారులు


మంచిర్యాలలోని కవాతు మైదానంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు, పాలనాధికారి కర్ణన్, ఇతర అధికారులు


నార్నూర్ మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద జాతీయ జెండాకు వందనం చేస్తున్న గ్రామస్థులు

మదినిండా తిరంగా జెండా

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా మంగళవారం స్వాతంత్ర్య దినం వేడుకలు అంబరాన్నంటాయి. వాడవాడలా త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రాల్లో జరిగిన వేడుకల్లో నేతలు నాటి పోరాట ఘట్టాలను గుర్తు చేసుకున్నారు. అధికారులు, ప్రభుత్వ పెద్దలు పాల్గొన్న ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వ ప్రగతి వేదిక ఆవిష్కృతమైంది. శకటాల ప్రదర్శన, సాంస్కృతిక ఉత్సవాలు ఆకట్టుకున్నాయి. ఆపన్నులకు ఆర్థిక సాయం పంపిణీ వంటివి జరిగాయి. పట్టణాలు, గ్రామాల్లోనూ వేడుకలు కోలాహలంగా సాగాయి.



కుభీరులో భారీ జాతీయ జెండాతో ర్యాలీ


రామకృష్ణాపూర్‌లో సింగరేణి కార్మికవాడలో...


ఖానాపూర్: దేశభక్తి పాటపై నృత్యం చేస్తున్న గిరిజన ఆశ్రమ విద్యార్థులు


దిలావర్‌పూర్‌లో జెండాతో చిన్నారి


ఆదిలాబాద్‌లో...


ఆదిలాబాద్: పోలీసుల కవాతు


ఆసిఫాబాద్‌లో అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమం


నిర్మల్‌లో విద్యార్థుల డప్పు చప్పుళ్లు


ఆదిలాబాద్‌లో...


ఆదిలాబాద్: బతుకమ్మ వేషధారణలో...


నిర్మల్‌లో...


భైంసాలో విద్యార్థుల నృత్యాలు


మంచిర్యాలలో యుద్ధ విన్యాసం ప్రదర్శిస్తున్న పోలీసులు


నిర్మల్‌లో సాంస్కృతిక నృత్యాలు చేస్తున్న విద్యార్థులు


మంచిర్యాలలో విద్యార్థుల నృత్య ప్రదర్శన


కెరమెరిలో రాకెట్‌తో, వివిధ నాయకుల వేషధారణలో విద్యార్థులు

మంచిర్యాల: నృత్యం చేస్తున్న సాంఘిక సంక్షేమశాఖ పాఠశాల విద్యార్థులు




ఆదిలాబాద్‌లో విద్యార్థుల గుస్సాడీ ప్రదర్శన


నిర్మల్‌లో అటవీశాఖ ర్యాలీ

మంచిర్యాల: జాతీయ గీతంపై నృత్యం చేస్తున్న విద్యార్థులు




బెల్లంపల్లి: బజార్ ఏరియా జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థుల ప్రదర్శన



౧౯, ౨౦ తేదీల్లో రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు

శ్రీరాంపూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: ఈ నెల 19, 20 తేదీల్లో శ్రీరాంపూర్‌లో ఇఫ్టూ అనుబంధ కార్మిక సంఘం గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు జీఎల్‌బీకేఎస్ రాష్ట్ర కార్యదర్శి బి.సంపత్‌కుమార్ తెలిపారు. మంగళవారం శ్రీరాంపూర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో నేటి రాజకీయ భౌతిక పరిస్థితులు, కార్మిక చట్టాల అమలు తదితర అంశాలను విశ్లేషిస్తూ ఈ నెల 19, 20 తేదీల్లో జీఎల్‌బీకేఎస్ రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



సింగరేణి ఏరియాల ఉత్తమ కార్మికులతో సీఎండీ, ఇతర విభాగాల అధికారులు

కార్మిక సంక్షేమంలో మనమే ఆదర్శం

సీఎండీ ఎన్.శ్రీధర్

కొత్తగూడెం పట్టణం, పోస్టాఫీస్ సెంటర్, న్యూస్‌టుడే: న్యూస్‌టుడే: కార్మికుల సంక్షేమం విషయంలో సింగరేణి సంస్థ వెనుకాడే ప్రసక్తే ఉండదు.. కార్మికుల ఆరోగ్యం, సంక్షేమం, రక్షణకు పూర్తిగా కట్టుబడి ఉంటాం.. అందుకోసం ఎంత ఖర్చునైనా భరించడానికి సిద్ధంగా ఉన్నాం.. సంస్థ పురోభివృద్ధి కార్మికుల సంక్షేమంతోనే ముడిపడి ఉంది. సమష్టి విజయాలు సాధించడంలో సింగరేణి సంస్థ మేటిగా నిలుస్తోంది. సంక్షేమం, పారిశ్రామిక శాంతిలో కోలిండియాకే ఆదర్శంగా సింగరేణి నిలుస్తోందని ఆ సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్ అన్నారు. కొత్తగూడెంలోని సింగరేణి ప్రకాశం మైదానంలో అట్టహాసంగా 71వ స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఎండీ శ్రీధర్ ప్రసంగించారు. కోలిండియాలో లేని కొన్ని సంక్షేమ కార్యక్రమాలను సింగరేణి సంస్థ అమలు చేస్తుందన్నారు. ఆసుపత్రులలో ఆధునికీకరణను పెద్ద ఎత్తున చేపట్టడంలో భాగంగా ఆధునిక వైద్యపరికరాలు, యూనిట్లను సమకూర్చినట్లు చెప్పారు. ఈ ఏడాది సైతం 'మీ కోసం-మీ ఆరోగ్యం కోసం' కార్యక్రమంలో భాగంగా సూపర్‌స్పెషాలిటీ వైద్యశిబిరాలను నిర్వహించబోతున్నట్లు స్పష్టం చేశారు. 'మీ కోసం-మీ చెంతకు' కార్యక్రమంలో తీసుకున్న సమస్యల పరిష్కారానికి కోట్లాది రూపాయలను వెచ్చించినట్లు తెలిపారు. సింగరేణి సమీప గ్రామాల అభివృద్ధికి సామాజిక బాధ్యతగా రూ.20 కోట్లు కేటాయించి మౌలిక సదుపాయలను కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది సైతం సింగరేణి ఆణిముత్యాలు పథకం ద్వారా ఉచిత శిక్షణా కార్యక్రమాలను అన్ని ఏరియాల్లో చేపడుతున్నామన్నారు. గత ఏడాది సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన అభ్యర్థులు 82 మంది పోలీసు శాఖలో ఉద్యోగాలు పొందిన విషయాన్ని ప్రస్తావించారు.

తొలగించిన కార్మికులకు మద్దతుగా భిక్షాటన



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సంజయ్‌కుమార్, డిస్మిస్ కార్మికులు

మందమర్రి, న్యూస్‌టుడే: సింగరేణిలో గైర్హాజరు పేరుతో తొలగింపునకు గురైన సింగరేణి కార్మికులకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ తేదేపా ఆధ్వర్యంలో కార్మికవాడల్లో భిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం మందమర్రి పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలోని వర్తక, వాణిజ్య సముదాయాలు, కార్మిక గృహాల్లో డిస్మిస్ కార్మికులతో కలిసి తెదేపా నాయకులు, కార్యకర్తలు భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా తెదేపా అనుబంధ యవత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.సంజయ్‌కుమర్ మాట్లాడారు. న్యాయంగా తమకు రావాల్సిన ఉద్యోగాల కోసం 14 సంవత్సరాలుగా తొలగింపు కార్మికులు, వారి కుటుంబసభ్యులు ఉద్యమాలు చేస్తుంటే తెరాస ప్రభుత్వం, గుర్తింపు సంఘం తెబొగకాసం నాయకులు పట్టించుకోవడంలేదన్నారు. కార్యక్రమంలో భాగంగా ముందు మార్కెట్‌లోని భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేశారు. తెదేపా నాయకులు గాజుల ప్రతాప్, షరిఫా, వాసాల సాగర్, బురదగూడెం రవి, మచ్చ శ్రీనివాస్, అజయ్, సింగరేణి డిస్మిస్ కార్మికుల సంఘం అధ్యక్షుడు రవిందర్, మల్లేశ్వరి, లత, రాంబాయి తదితరులు పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



జాతీయ జెండాను ఎగురవేస్తున్న మందమర్రి సింగరేణి జీఎం ఎం.రాఘవులు



మందమర్రిలో ఆకట్టుకున్న సింగరేణి పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

శ్రీరాంపూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీరాంపూర్ ఏరియాలోని వివిధ గనులు, విభాగాలపై స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జీఎం కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఏరియా జీఎం సుభాని పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని ఏరియాలోని ఉత్తమ కార్మికులను జీఎం, ఇతర అధికారులు ఘనంగా సన్మానించారు. వేడుకల్లో భాగంగా సీసీసీలోని సింగరేణి పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకొన్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం పీవీ సత్యనారాయణ, డీజీఎం(పీ) చిత్తరంజన్‌కుమార్, గుర్తింపు సంఘం ఏరియా ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, ఏజెంట్లు, అన్ని గనుల మేనేజర్లు, అధికారులు, గుర్తింపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

☛ నస్పూర్ కాలనీలోని సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎస్‌సీఎంఎల్‌యూ కార్యనిర్వాహక అధ్యక్షుడు డి.అన్నయ్య పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సీఎంఎల్‌యూ నాయకులు ఎం.జనార్ధన్, యుగందర్ తదితరులు పాల్గొన్నారు.

☛ సీసీసీ కార్నర్‌లోని నర్సయ్య భవన్‌లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఏఐటీయూసీ నాయకులు కొట్టె కిషన్‌రావు, వేణుమాదవ్ తదితరులు పాల్గొన్నారు.

☛ నస్పూర్ కాలనీలోని తెబొగకాసం కార్యాయంలో సంఘం ఏరియా ఉపాధ్యక్షుడు కె.సురేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెబొగకాసం నాయకులు ఏనుగు రవీందర్ రెడ్డి, బంటు సారయ్య తదితరులు పాల్గొన్నారు.

☛ సీసీసీ నస్పూర్ కాలనీలోని హెచ్చెమ్మెస్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో సంఘం ఏరియా ఉపాధ్యక్షుడు పేరం రమేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్చెమ్మెస్ నాయకులు కరీముల్లా, వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మందమర్రి: రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని సాధిస్తూ ప్రమాద రహిత సంస్థగా సింగరేణిని తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని మందమర్రి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ ఎం.రాఘవులు అన్నారు. మందమర్రిలోని జీఎం కార్యాలయం ఆవరణలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. సింగరేణి ఎస్అండ్‌పీసీ, సిఐఎస్ఎఫ్ సిబ్బందితో గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జీఎం వేడుకలనుద్దేశించి మాట్లాడారు. విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉత్తమ కార్మికులు వారి కుటుంబసభ్యులను జీఎం ఎం.రాఘవులు ఘనంగా సన్మానించారు. సింగరేణి ఉన్నత పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఏరియా ఏస్వోటుజీఎం కె.వెంకటేశ్వర్లు, కె.కె ఓసీపీ పీవో వి.రాంమూర్తి, ఏజంట్లు వెంకటేశ్వర్లు, కుమారస్వామి, సింగరేణి అధికార ప్రతినిధి, డీజీఎం పర్సనల్ పి.గోవిందరాజు, తెబొగకాసం ఉపాధ్యాక్షుడు మేడిపల్లి సంపత్, సింగరేణి అధికారులు సంఘం ఏరియా బాధ్యులు అంజయ్య, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



శ్రీరాంపూర్‌లో నృత్యం చేస్తున్న సింగరేణి పాఠశాల విద్యార్థులు

బొగ్గు గనులు, విభాగాలు, కార్మిక సంఘాల కార్యాలయాలపై..

స్వాతంత్ర్య వేడుకలను మందమర్రి ఏరియాలోని కె.కె-1, 5, ఆర్కే-1ఏ, కె.కె, ఆర్కేపీ ఓసీపీలు, కాసీపేట, శాంతిఖని బొగ్గు గనులు, కె.కె-డిస్పెన్సరీ, వర్క్‌షాపు, స్టోర్స్, సివిల్, ఎంవీటీసీ, ఎస్అండ్‌పీసీ, సీఈఆర్ క్లబ్ తదితర విభాగాలపై సింగరేణి యాజమాన్యం, కార్మిక సంఘాలు వేర్వేరుగా మువ్వెన్నెల జెండాను ఎగురవేసి వేడుకలను జరుపుకొన్నారు. కె.కె-డిస్పెన్సరి ఇన్చార్జి డాక్టర్ జగదీష్‌కుమార్, సీనియర్ సానిటరీ ఇన్స్‌పెక్టర్ కంబాల రాజనర్సు, తెబొగకాసం, ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ, హెచ్ఎంఎస్, సింగరేణి ఎస్సీ ఎస్టీ సంఘం బాధ్యులు మేడిపల్లి సంపత్, సలెంద్ర సత్యనారాయణ, భీమనాధుని సుదర్శనం, మిట్ట సూర్యనారాయణ, బోనాల శ్రీనివాస్, జీవన్‌జోయల్, జీడి బాపు, కంబాల రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.



తెబొగకాసం కార్యాలయంలో..



నృత్యం చేస్తున్న బాలికలు



సీసీసీలో వందనం చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు



మందమర్రిలోని హెచ్ఎంఎస్ కార్యాలయంలో..

పరిశుభ్రత పక్షోత్సవాలు ప్రారంభం

మందమర్రి, న్యూస్‌టుడే: సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పరిశుభ్రత పక్షోత్సవాలు(స్వచ్ఛ పక్వాడా) కార్యక్రమాన్ని మందమర్రి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ ఎం.రాఘవులు ప్రారంభించారు. మంగళవారం మందమర్రిలోని ఎల్లందు క్లబ్ ఆవరణలోని అధికారులు గృహ సముదాయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ఆయన ఏరియా ఏస్వోటూజీఎం కె.వెంకటేశ్వర్లు, కేకే ఓసీపీ పీవో వి.రాంమూర్తితో కలిసి మొక్కలు నాటారు. అనంతరం క్లబ్ ఆవరణలో ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలు, చెట్లను శ్రమదానం చేసి తొలగించారు. ఏజీఎం అంథోనిరెడ్డి, ఎజెంటు వెంకటేశ్వర్లు, డీజీఎంలు గోవిందరాజు, రాజశేఖర్, బుచ్చయ్య, సింగరేణి అధికారులు సంఘం ఏరియా బాధ్యులు అంజయ్య, సీనియర్ సెక్యూరిటీ అధికారి వెంకటేశ్వర్లు, సివిల్ ఈఈ జయప్రకాశ్, సింగరేణి ఫారెస్టీ అధికారి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ గ్రామీణం: అనారోగ్య సమస్యలు తలెత్తకుండా కాలనీవాసులు నిత్యం తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని శ్రీరాంపూర్ జీఎం సుభాని సూచించారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛ పక్వాడా కార్యక్రమాన్ని మంగళవారం ఆయన శ్రీరాంపూర్‌లో ప్రారంభించారు. ఎస్ఓటు జీఎం పీవీ సత్యనారాయణ, తెబొగకాసం ఏరియా ఉపాధ్యక్షుడు కె.సురేందర్‌రెడ్డి, డీవైజీఎం(పీ) చిత్తరంజన్‌కుమార్, ఇతర అధికారులు కవీంద్ర, రాజేశ్వర్‌రెడ్డి, జాన్‌ఆనంద్, వైకుంఠం, చంద్రమణి, షఫీ, వివిధ గనుల మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన: కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'స్వచ్ఛ పక్వాడా' కార్యక్రమాన్ని బెల్లంపల్లి ఏరియాలో శ్రీకారం చుట్టారు. మంగళవారం గోలేటి టౌన్‌షిప్‌లో చేపట్టిన స్వచ్ఛ పక్వాడా కార్యక్రమాన్ని బెల్లంపల్లి ఏరియా జీఎం కె.రవిశంకర్, సేవా సమితి అధ్యక్షురాలు అనురాధతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా గోలేటి సమీపంలో శ్మశానానికి కేటాయించిన స్థలంలో పూర్తిగా ఏపుగా పిచ్చి మొక్కలు పెరిగి అనువుగా లేకపోవడంతో జీఎంతో పాటు ఎస్ఓటు జీఎం కొండయ్య, అధికారులు, పాఠశాల విద్యార్థులు వాటిని తొలగించారు. గోలేటిలోని కార్మిక క్వార్టర్లలో జీఎం, సేవా సమితి అధ్యక్షురాలు అనురాధ, ఎస్ఓటు జీఎం కొండయ్య, ఇతర అధికారులు చీపుర్లతో రహదారులను ఊడ్చి శుభ్రం చేశారు. ముందుగా అధికారులు, ఉద్యోగుల కుటుంబాలు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏరియా అధికార సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, ఏజీఎం రామారావు, డీవైపీఎం సుదర్శన్, రాజేశ్వర్, పర్సనల్‌మేనేజర్ రామశాస్త్రి, డీజీఎం ప్రసాదరావు, తెబొగకాసం ఉపాధ్యక్షుడు సదాశివ్, ఏఐటీయూసీ కార్యదర్శి ఎస్.తిరుపతి పాల్గొన్నారు.



చెత్తను గంపలో ఎత్తుతున్న బెల్లంపల్లి జీఎం రవిశంకర్



మొక్క నాటుతున్న మందమర్రి ఏరియా సింగరేణి జీఎం ఎం.రాఘవులు



శ్రీరాంపూర్‌లో పిచ్చిమొక్కలను తొలగిస్తున్న జీఎం సుభాని, తదితరులు

ఆదిలాబాద్‌లో


ఆదిలాబాద్ షెడ్యూల్డ్ కులాల సేవా అధికార సంస్థ శకటం


మిషన్ భగీరథ శకటం


వైద్య ఆరోగ్యశాఖ శకటం

నిర్మల్‌లో


నిర్మల్‌లో అటవీశాఖ శకటం

మంచిర్యాలలో


మంచిర్యాలలో మొదటి బహుమతి పొందిన అంగన్‌వాడీ కేంద్రం


రెండవ బహుమతి: మిషన్ భగీరథ శకటంలో ఇంటింటికి మంచినీరు


మూడో బహుమతి: విద్యాశాఖ, వయోజన విద్య ప్రదర్శనలు


నిర్మల్ పశుసంవర్థక శాఖ శకటం

కుమురంభీం


ఆసిఫాబాద్‌లో మొదటి స్థానంలో నిలిచిన వైద్య ఆరోగ్య శాఖ శకటం


ద్వితీయ స్థానంలో ఆర్‌డబ్ల్యుఎస్ శకటం


తృతీయ స్థానంలో డీఆర్‌డీఏ శకటం


నిర్మల్ అగ్నిమాపకదళం

గిరిజన విద్య, వైద్యం అభివృద్ధికి ప్రత్యేక కృషి

★ ఐటీడీఏ ఏపీఓ జనరల్ కుమ్ర నాగోరావు

ఉట్నూరు, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు ఐటీడీఏ ఏపీఓ జనరల్ కుమ్ర నాగోరావు అన్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం ఆయన ఇక్కడి ఐటీడీఏ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ.. గిరిజనులకు విద్యా, వైద్యం, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు జిల్లా పాలనాధికారి బుద్ధప్రకాష్ ఎం. జ్యోతి, ఐటీడీఏ ఇన్‌ఛార్జి పీఓ కర్ణన్ నేతృత్వంలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులకు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీడబ్ల్యూఏసీ ఛైర్మన్ కనక లక్కేరావు, ఆర్డీఓ విద్యాసాగర్, డీడీ పోచం, ఎంపీపీ విమల, జడ్పీటీసీ సభ్యుడు జగ్జీవన్, సర్పంచి బొంత ఆశారెడ్డి, ఏఓ పెందూర్ భీము, ప్రత్యేక అధికారి సనత్‌కుమార్‌శాస్త్రి, ఏజెన్సీ వైద్యాధికారి కుమ్ర బాలు, జిల్లా ఉపవైద్యాధికారి ప్రభాకర్‌రెడ్డి, ఏటీడీఓ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు..

పంద్రాగస్టు వేడుకలల్లో భాగంగా గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గేయాలపాన అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు గిరిజన నాయకుడు జాధవ్ రమణానాయక్ నగదు బహుమతిని అందజేసి అభినందించారు.


ప్రసంగిస్తున్న ఐటీడీఏ ఏపీఓ జనరల్ కుమ్ర నాగోరావు


గిరిజన విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన


గణతంత్ర దినోత్సవంలో పాల్గొనే ఆర్‌డీసీ కెడెట్లకు డ్రిల్‌పై శిక్షణ ఇస్తున్న ఎన్‌సీసీ అధికారులు

ఆర్డీసీ శిబిరానికి ఎంపికైన కెడెట్లకు ప్రత్యేక శిక్షణ

ఆదిలాబాద్ గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదిలాబాద్ మండలంలోని మావల గ్రామ పంచాయతీ పరిధిలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో 32 తెలంగాణ బటాలియన్ ఆధ్వర్యంలో ఏడు రోజులుగా కొనసాగుతున్న ఎన్‌సీసీ శిబిరంలో మంగళవారం జాతీయ థల్ సైనిక్ శిబిరానికి ఎంపికైన కెడెట్లకు అధికారులు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. తొలుత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ చేసి మొక్కలు నాటారు. అనంతరం ఫైరింగ్, మ్యాప్‌రీడింగ్, బ్యాటిల్‌క్రాఫ్ట్, మిలిటరీలపై విద్యార్థులకు మెలకువలు నేర్పించారు. వచ్చే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనున్న ఆర్‌డీసీ కెడెట్‌లకు డ్రిల్, ఫైరింగ్, ఫీల్డ్‌క్రాఫ్ట్ తదితర అంశాలలో శిక్షణ అందించారు. కార్యక్రమంలో శిబిరం కమాండింగ్ లెఫ్టినెంట్ కల్నల్ సనాల్ కుమార్, ఎన్‌సీసీ అధికారులు జగ్‌రావు, పి.నరెందర్, అశోక్, స్వరూపరాణి, శ్రీనివాస్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

నేటి చిత్రం


ఉట్నూరులో జాతీయ జెండాకు చిక్కులు పడడంతో సరిచేస్తున్న తెరాస నాయకుడు రాములు


స్తంభం ఎక్కి జెండాను సరిచేస్తున్న దృశ్యం

జెండా చిక్కులు..

ఉట్నూరు పాతబస్టాండ్‌లో తెరాస నాయకుడు రాములు జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న సమయంలో దానికి చిక్కులు పడ్డాయి. ఎంత ప్రయత్నించినా జెండా చిక్కులు వీడకపోవడంతో చివరికి ఓ వ్యక్తిని స్తంభంపైకి ఎక్కించి జెండాను సరిచేయాల్సి వచ్చింది.

\- న్యూస్‌టుడే, ఉట్నూరు

పోలీసు పటాలంలో ఘనంగా వేడుకలు

గుడిపేట (మంచిర్యాల గ్రామీణం), న్యూస్‌టుడే: హాజీపూర్ మండలం గుడిపేటలోని తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీసు 13వ పటాలంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండా పండగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పటాలం కమాండెంట్ జీవీఎస్. మూర్తి జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీసు అమరవీరులకు నివాళులు అర్పించారు. పటాలం పోలీసులు ప్రత్యేకంగా చేసిన పరేడ్ పలువురిని అలరించింది. అనంతరం విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పటాలం అదనపు కమాండెంట్ తాజుద్దీన్, ఆర్‌ఐలు లెనిన్‌బాబు, సతీష్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


జాతీయ జెండాను ఎగురవేసి సెల్యూట్ చేస్తున్న కమాండెంట్ జీవీఎస్.మూర్తి, తదితరులు



ముఖ్యమైన తేదీలు

★ యూపీఎస్సీలోని వివిధ ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి: *31* ఆగస్టు

★ ఇంటెలిజెన్స్ బ్యూరోలోని ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి: *2* సెప్టెంబరు

★ నిట్ రూర్కెలాలోని ఉద్యోగాలకు చివరి తేదీ: *11* సెప్టెంబరు

★ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో నాన్‌టీచింగ్ పోస్టులకు: 18 సెప్టెంబరు

3562 ప్రొబేషనరీ ఆఫీసర్లు

ఉద్యోగాలు

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ ప్రొబేషనరీ ఆఫీసర్లు/ మేనేజ్‌మెంట్ ట్రెయినీస్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ మొత్తం ఖాళీలు: 3562

★ అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 20 నుంచి 30 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు అయిదు సంవత్సరాలు, ఓబీసీ (నాన్ క్రీమీ లేయర్) అభ్యర్థులకు మూడు సంవత్సరాలు, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు పది సంవత్సరాలు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.

★ ఎంపిక: ఆన్‌లైన్ రాతపరీక్ష (ప్రిలిమ్స్, మెయిన్), ఇంటర్వ్యూ ఆధారంగా.

★ **పరీక్ష విధానం:**

★ **ప్రిలిమినరీ ఎగ్జామినేషన్:** ఇంగ్లిష్ లాంగ్వేజ్ (30 ప్రశ్నలు, 30 మార్కులు), క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ (35 ప్రశ్నలు, 35 మార్కులు), రీజనింగ్ ఎబిలిటీ (35 ప్రశ్నలు, 35 మార్కులు) నుంచి మొత్తం 100 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు: 100. కాల వ్యవధి: 1 గంట.

★ **మెయిన్ ఎగ్జామినేషన్:** రీజనింగ్ అండ్ కంప్యూటర్ ఆప్టిట్యూడ్ (45 ప్రశ్నలు, 60 మార్కులు, 60 నిమిషాలు), జనరల్/ ఎకానమీ/ బ్యాంకింగ్ అవేర్‌నెస్ (40 ప్రశ్నలు, 40 మార్కులు, 35 నిమిషాలు), ఇంగ్లిష్ లాంగ్వేజ్ (35 ప్రశ్నలు, 40 మార్కులు, 40 నిమిషాలు), డేటా అనాలిసిస్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్ (35 ప్రశ్నలు, 60 మార్కులు, 45 నిమిషాలు) నుంచి మొత్తం 155 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు 200. కాల వ్యవధి: 3 గంటలు. ఇవి కాక ఇంగ్లిష్ లాంగ్వేజ్ (లెటర్ రైటింగ్ అండ్ ఎస్సే) నుంచి 25 మార్కులకు రెండు ప్రశ్నలు ఇస్తారు. దీనికి 30 నిమిషాల వ్యవధి ఉంటుంది.

★ ప్రిలిమ్స్, మెయిన్స్ రెండింటిలో నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది.

★ దరఖాస్తు రుసుము: ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.100, ఇతరులు రూ.600 దరఖాస్తు రుసుమును ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా చెల్లించాల్సి ఉంటుంది.

★ ప్రిలిమినరీ పరీక్ష తేదీలు: అక్టోబరు 7, 8, 14, 15

★ మెయిన్ ఎగ్జామినేషన్: 26 నవంబరు

★ తెలుగు రాష్ట్రాలకు పరీక్ష కేంద్రాలు (ప్రిలిమ్స్): చీరాల, చిత్తూరు, గుంటూరు, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, పుత్తూరు, రాజమండ్రి, శ్రీకాకుళం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.

★ మెయిన్స్: గుంటూరు, కర్నూలు, విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

★ చివరి తేదీ: ***5 సెప్టెంబరు***

వెబ్‌సైట్: **www.ibps.in**

నిట్, రూర్కెలాలో 203 ఖాళీలు

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రూర్కెలా ఇంజినీరింగ్, ఆర్కిటెక్చర్, సైన్స్, హ్యూమానిటీస్, మేనేజ్‌మెంట్ విభాగాల్లో ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✻ మొత్తం ఖాళీలు: 203 (అన్‌రిజర్వ్‌డ్ - 55, ఎస్సీ - 40, ఎస్టీ - 26, ఓబీసీ - 82)

✻ అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్

✻ ఖాళీ ఉన్న విభాగాలు/ స్పెషలైజేషన్స్/ అకడెమిక్ గ్రూప్‌లు: బయోటెక్నాలజీ అండ్ మెడికల్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్, కెమికల్ ఇంజినీరింగ్, సెరామిక్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, కెమిస్ట్రీ, ఎర్త్ అండ్ అట్మాస్ఫియరిక్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ఫుడ్ ప్రాసెస్ ఇంజినీరింగ్, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, ఇండస్ట్రియల్ డిజైన్, లైఫ్ సైన్స్, మ్యాథమెటిక్స్, మెకానికల్ ఇంజినీరింగ్, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్, మైనింగ్ ఇంజినీరింగ్, ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, ఫిజిక్స్ అండ్ ఆస్ట్రానమీ, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్.

అర్హతలు: ఇంజినీరింగ్ విభాగంలో పోస్టులకు ప్రథమ శ్రేణి మార్కులతో సంబంధిత విభాగంలో బీఈ/ బీటెక్ ఉత్తీర్ణులై ఉండాలి.

★ ఇండస్ట్రియల్ డిజైన్‌కి 60 శాతం మార్కులతో బీటెక్/ బీడీఈఎస్‌తోపాటు సంబంధిత విభాగంలో పీహెచ్‌డీ అవసరం.

★ ఆర్కిటెక్చర్ విభాగానికి ప్రథమ శ్రేణిలో బీఆర్క్, ఎంఆర్క్/ పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ సైన్స్/ హ్యూమానిటీస్, సోషల్ సైన్సెస్ విభాగాలకు సంబంధిత విభాగంలో ప్రథమ శ్రేణి మార్కులతో మాస్టర్స్ డిగ్రీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ పోస్టులకు మేనేజ్‌మెంట్‌లో ప్రథమ శ్రేణి మార్కులతో ఎంబీఏ/ పీడీడీబీఎంతోపాటు పీహెచ్‌డీ అవసరం.

★ ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

చివరి తేదీ: *11 సెప్టెంబరు*

వెబ్‌సైట్: nitrkl.ac.in

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ మొత్తం ఖాళీలు: 15.

★ డాక్యుమెంటేషన్ కమ్ టెక్నికల్ అసిస్టెంట్/ లైబ్రేరియన్ - 1.

★ సీనియర్ అసిస్టెంట్ - 2 (ఏదైనా డిగ్రీతోపాటు సంబంధిత విభాగంలో అనుభవం అవసరం).

★ జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ - 1.

★ స్టెనోగ్రాఫర్ - 4 (ఏదైనా డిగ్రీతోపాటు లోయర్ స్టెనోగ్రఫీ, టైప్ రైటింగ్‌లో సర్టిఫికెట్, కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం).

★ ల్యాబొరేటరీ అటెండెంట్ - 1.

★ ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 2. (లైబ్రరీ సైన్స్/ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్‌లో 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ లేదా తత్సమాన అర్హతతోపాటు అనుభవం ఉండాలి. కంప్యూటర్ అప్లికేషన్‌లో డిప్లొమా ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.

★ జూనియర్ ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 1.

★ లైబ్రరీ అటెండెంట్ - 2 (ఎస్ఎస్‌సీ లేదా తత్సమాన అర్హతతోపాటు సంబంధిత విభాగంలో సర్టిఫికెట్ అవసరం).

★ మెస్ సూపర్‌వైజర్ - 1.

★ దరఖాస్తు: 18 ఆగస్టు నుంచి 18 సెప్టెంబరు వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

★ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: ***29 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **uohyd.ac.in**

ఇంటెలిజెన్స్ బ్యూరోలో 1300 ఖాళీలు



కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇంటెలిజెన్స్ బ్యూరో అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ గ్రేడ్-2/ ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ 2017 కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ **పోస్టు పేరు:** అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్/ ఎగ్జిక్యూటివ్

★ **ఖాళీలు:** 1300 (అన్ రిజర్వ్‌డ్ - 951, ఓబీసీ - 184, ఎస్సీ - 109, ఎస్టీ - 56).

★ **అర్హత:** ఏదైనా గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉంటే మంచిది.

★ **వయసు:** 18 నుంచి 27 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్లు, ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.

★ **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ **పరీక్ష విధానం:** టైర్ - 1, టైర్ - 2 అనే రెండు రాత పరీక్షలు నిర్వహిస్తారు.

★ **టైర్ – 1:** ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ ఎనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. 100 మార్కులు. వ్యవధి: 60 నిమిషాలు. నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది. టైర్ - 1 లో అర్హత సాధించిన అభ్యర్థులకు టైర్ - 2 పరీక్ష నిర్వహిస్తారు.

★ **టైర్ – 2:** డిస్క్రిప్టివ్ తరహాలో ఉంటుంది. ఎంపిక చేసిన అంశంపై ఎస్సే రాయాల్సి ఉంటుంది (దీనికి కేటాయించిన మార్కులు 30). మరో ప్రశ్నగా 20 మార్కులకు ఇంగ్లిష్ కాంప్రెహెన్షన్ అండ్ ప్రిసైజ్ రైటింగ్ ఉంటుంది. మొత్తం వ్యవధి - 60 నిమిషాలు.

★ టైర్ - 2లో అర్హత సాధించిన అభ్యర్థులకు 100 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.

★ తెలుగు రాష్ట్రాలకు పరీక్ష కేంద్రాలు: విజయవాడ, హైదరాబాద్.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ **చివరి తేదీ: *2 సెప్టెంబరు***

★ **వెబ్‌సైట్: www.mha.nic.in**

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఆన్‌లైన్ రిక్రూట్‌మెంట్ అప్లికేషన్ ద్వారా కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ అసిస్టెంట్ డైరెక్టర్ (కెమిస్ట్రీ) - 1.

★ అసిస్టెంట్ ఇంజినీర్ (ఎలక్ట్రికల్ - 1, మెకానికల్ - 2).

★ స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ (అనాటమీ - 8, అబ్‌స్ట్రెట్రిక్స్ అండ్ గైనకాలజీ - 13, ఆప్తల్మాలజీ - 3, ఆర్థోపెడిక్స్ - 1, పీడియాట్రిక్ కార్డియాలజీ - 2, రేడియో థెరపీ - 10).

★ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ - 6.

★ డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ - 5.

★ లెక్చరర్ (మెకానికల్ - 1, ఎలక్ట్రికల్ - 1).

★ అర్హతలు, వయసు మొదలైన వివరాల కోసం వెబ్‌సైట్ చూడొచ్చు.

★ ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.

★ **చివరి తేదీ: *31 ఆగస్టు***

★ వెబ్‌సైట్: **www.upsconline.nic.in**

ఎగ్జిక్యూటివ్‌లు

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ కింది ఎగ్జిక్యూటివ్ పోస్టులను భర్తీ చేయనుంది.

★ హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ - 20

★ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ - 5

★ అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ - 2

★ ఎంపిక: యూజీసీ - నెట్ నవంబరు 2017లో సాధించిన స్కోరు ఆధారంగా.

★ అర్హతలు, వయసు మొదలైన పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడొచ్చు.

★ వెబ్‌సైట్: **www.ongcindia.com**

Mail your feedback to
pratibhadesk@eenadu.net

ప్రవేశాలు — యూజీసీ నెట్ - 2017

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్/ జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ అర్హత కోసం నిర్వహించే యూజీసీ - నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నవంబరు 2017)కు నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ అర్హత: హ్యూమానిటీస్/ సోషల్ సైన్స్/ మేనేజ్‌మెంట్/ సైన్స్/ ఆర్ట్స్ విభాగాల్లో 55 శాతం మార్కులతో పీజీ లేదా తత్సమాన అర్హత అవసరం.

★ వయసు: అసిస్టెంట్ పోస్టులకు గరిష్ఠ వయోపరిమితి లేదు. జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయసు 1 నవంబరు 2017 నాటికి 28 సంవత్సరాలకు మించకూడదు.

★ పరీక్ష ఫీజు: జనరల్ అభ్యర్థులు రూ.1000, ఓబీసీ అభ్యర్థులు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.250 పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

★ పరీక్ష విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే ఈ పరీక్షలో మొత్తం మూడు పేపర్లు ఉంటాయి.

★ పేపర్ - 1: 50 ప్రశ్నలు, 100 మార్కులు, సమయం 1 గంట 15 నిమిషాలు.

★ పేపర్ - 2: 50 ప్రశ్నలు, 100 మార్కులు, సమయం 1 గంట 15 నిమిషాలు

★ పేపర్ - 3: మొత్తం మార్కులు 150. 75 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి 2.30 గంటలు.

★ తెలుగు రాష్ట్రాలకు పరీక్షా కేంద్రాలు: గుంటూరు, తిరుపతి, విశాఖపట్నం, హైదరాబాద్, వరంగల్.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ పరీక్ష తేదీ: 5 నవంబరు

★ **చివరి తేదీ: *11 సెప్టెంబరు***

వెబ్‌సైట్: cbsenet.nic.in

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్

కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ సబ్‌ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ ఖాళీలు: సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) - 21.

★ అర్హత: మెట్రిక్యులేషన్/ తత్సమాన ఉత్తీర్ణతతోపాటు సివిల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా అవసరం.

★ వయసు: 20 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో. ★ చివరి తేదీ: ***22 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **www.itbpolice.nic.in**

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 **Maximum Marks: 80** **Time: 45 Mts.**

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

Directions (Q.66 - 70): Study the following information carefully to answer the given questions.

In a college, there were 700 students in 2012. The college offers Engineering in five specializations - Computer Science, Civil, Electrical, Mechanical and Biotechnology. Out of the total number of male students in the college, 30% study Computer Science, 15% study Civil, 18% study Electrical, 12% study Mechanical and the remaining students study Biotechnology. Out of the total number of female students in the college, 35% study Computer Science, 5% study Civil, 20% study Electrical and 15% Study Mechanical. There are 75 female students in Biotechnology.

66. The number of male students in Biotechnology is what percent more than the number of female students studying in the same course?

1) $35\frac{1}{2}$ 2) $37\frac{1}{6}$ 3) $33\frac{1}{3}$
4) $35\frac{1}{8}$ 5) $34\frac{1}{6}$

67. What is the respective ratio between the male students in Computer Science and the number of female students studying in the same course?



1) 15 : 8 2) 13 : 9 3) 8 : 7
4) 10 : 9 5) 4 : 3

68. What is the difference between the total number of female students in Electrical and Mechanical together and total number of males studying in the same courses together?

1) 12 2) 19 3) 15
4) 11 5) 17

69. The total number of male students in Civil and Computer Science together is what percent of the total number of students (male and female) studying in these two courses together?

1) 66 2) 62.5 3) 64
4) 65 5) 60

70. What is the average number of students (male and female) in Mechanical and Biotechnology?

1) 132 2) 124 3) 134
4) 128 5) 138

Directions (Q.71 - 75): What approximate value will come in place of the question mark (?) in the following questions? (You are not expected to calculate the exact value.)

71. 465.84 + 764.86 – 211.99 = ?

1) 1100 2) 1080 3) 1000
4) 1020 5) 1060

72. 149.9% of 149.9 + 149.9 = ?

1) 375 2) 400 3) 350
4) 425 5) 450

73. $3001 \times 749 \div 1001 - 1399 = ?$

1) 650 2) 700 3) 950
4) 850 5) 1000

74. $\sqrt{2642} - \sqrt{1156} + \sqrt{459} = ?$

1) 50 2) 90 3) 40
4) 20 5) 30

75. $\frac{901}{29} \times \frac{91}{301} \div \frac{51}{599} = ?$

1) 140 2) 120 3) 60
4) 80 5) 110

76. A man sold a wristwatch for Rs.2,400 at a loss of twenty five percent. At what rate should he have sold the wrist-watch to earn a profit of twenty five percent?

1) Rs.3,600 2) Rs.4,000
3) Rs.3,500 4) Rs.3,800
5) None of these

77. The average of five numbers is 56. If the average of first four numbers is 54, what is the value of the fifth number?

1) 68 2) 72 3) 56
4) 64 5) None of these

78. If a number is added to seven-ninth of thirty five percent of 900, the value so obtained is 325. What is the number?

1) 60 2) 120 3) 90
4) 180 5) None of these

79. The ratio between the three angles of a quadrilateral is 1 : 4 : 5 respectively. The value of the fourth angle of the quadrilateral is 60°. What is the difference between the value of the largest and the smallest angles of the quadrilateral?

1) 120° 2) 90° 3) 110°
4) 100° 5) None of these

80. What least number should be subtracted from 1740, so that it will be completely divisible by 88?

1) 156 2) 68 3) 58
4) 146 5) None of these

Key

66-3	69-5	72-1	75-5	78-5
67-3	70-3	73-4	76-2	79-1
68-3	71-4	74-3	77-4	80-2.

Explanations

1. $A \le R \le N = G \ge T > S$

Conclusions

I. A < S: Not True

II. A = S: Not True

(2-3):

$C > R \le E = T$

$R < Y; U \ge E$

$C > R < Y$

$Y > R \le E \le U$

$C > R \le E = T \le U$

2. Conclusions

I. C > Y: Not True

II. $U \ge Y$: Not True

3. Conclusions

I. $U \ge R$: True

II. $T \le U$: True

(4 – 5):

$P \ge R = B \le S$

$C \le B > Z$

$P \ge R = B > Z$

$Z < R = B \le S$

$C \le B \le S$

4. Conclusions

I. Z = P: Not True

II. $S \le Z$: Not True

5. Conclusions

I. C < S: Not True II. C = S: Not True

C is either smaller than or equal to S. Therefore, either Conclusion I or Conclusion II follows.

6.

$L \xrightarrow{+3} O \xrightarrow{-5} J$

$F \xrightarrow{+3} I \xrightarrow{-5} D$

$R \xrightarrow{+3} U \xrightarrow{-5} P$

$I \xrightarrow{+3} L \xrightarrow{+2} N$

$C \xrightarrow{+3} F \xrightarrow{-5} A$

7.

$B \xrightarrow{+1} C \xrightarrow{+2} E \xrightarrow{+3} H \xrightarrow{+4} L \xrightarrow{+5} \boxed{Q}$

(8 – 10):

7th	G
6th	C
5th	D
4th	A
3rd	F
2nd	E
1st	B

8. G lives on the topmost floor.

9. C lives immediately above D's floor.

10. F, D. B and G live on odd numbered floor. C lives on even numbered floor.

(11 – 15):

Person	Pen	Car	Watch
Suman	Parker	Mica	Samay
Mrudula	Cello	City	Citizen
Amir	Lamy	Santro	Timex
Veena	Lexi	WagonR	Titan
Harsh	Pointer	Swift	Fastrack

11. Suman likes Samay watch.

12. Harsh likes Pointer pen.

13. Harsh likes Fastrack watch.

14. Harsh likes Swift car.

15. Veena likes Titan watch.

16. It is requested to send another type of letter. It implies that format and emphasis of different types of letters is different. Again, it is clearly mentioned to send an official letter rather than semi-official letter on this subject.

Therefore, it is possible to send different types of letters on the same subject.

17. Only assumption I is implicit in the statement. The details of passengers are required for booking the tickets.

18. Clearly, both the assumptions are implicit in the statement.

19. The date of birth of Yasir is February 29. It means he was born in a Leap Year.

From statement I:

Leap Year between 2005 and 2011 was 2008.

From statement II:

2012 - 4 = 2008 and 2008 was a Leap year.

20. From statement I:

Out of 42 students, 38 play both chess and cricket and the remaining four play only cricket. Therefore, no student plays only chess.

(21-25):

Left Q R T X U P W V S Right

21. V sits seventh to the right of Q.

22. Q and S are seated at two extreme ends of the line.

23. Three persons - T, X and U - are seated between R and P.

24. T sits fifth to the left of V. Q sits fifth to the left of P. X sits fifth to the left of S.

25. Seventh from the left ⇒ W

Fifth from the right ⇒ U

P sits exactly between U and W.

(26 – 30):

Day	Person	City
Monday	R	New York
Tuesday	M	Bangkok
Wednesday	S	Tokyo
Thursday	O	Paris
Friday	P	Seoul
Saturday	N	Madrid
Sunday	Q	London

26. O attended Seminar on Thursday and Thursday – 1 = Wednesday.

N attended Seminar on Saturday and Saturday – 1 = Friday.

Q attended Seminar on Sunday and Sunday – 1 = Saturday.

S attended Seminar on Wednesday and Wednesday – 1 =Tuesday.

M attended Seminar on Tuesday and Tuesday + 2 = Thursday.

27. N attended Seminar in Madrid on Saturday.

28. P attended Seminar in Seoul on Friday.

29. The combination Thursday - O - Paris is correct.

30. R attended Seminar in New York on Monday.

M attended Seminar exactly between R and S.

P attended Seminar in Seoul on Friday.

31. The inference is definitely false. An example cannot support the inference.


32. The inference seems to be false as the use of term 'most' makes the inference doubtful. But the first part talks about the same.

33. Clearly, the inference is definitely true.

34. The advice is meant for all who are associated with business. Therefore, the inference is probably true.

35. In the passage it is mentioned that the author saw the film 'The wizard Oz' three times. It does not imply that he watches most movies more than twice.

36.



I. ✔ ✕ II. ✕ ✔

Either I or II follows.

(మిగతా వివరణలు రేపటి పేజీల్లో)

హాయ్! ఓ బుజ్జీ!!

ఏదీ అంతిమ విజయం కాదు, తదుపరి ఆశయం, లక్ష్యం ఎప్పుడూ ఉండాలి, వాటి సాధన కోసమే కష్టించాలి

– అబ్రహం లింకన్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Pure = శుద్ధమైన
- మక్కువ = ఇష్టం

ఒకే ప్రశ్న

‘ఫాదర్ ఆఫ్ ఆయుర్వేద’ అని ఎవరిని అంటారు?

నవ్వుల జల్లులు!

తండ్రి: ఎప్పుడూ నిద్రేమిట్రా నీకు?

రవి: మీరే కదా నాన్నా! కలలు కనాలి, వాటిని సాధించాలని చెప్పారు!

- వాడపర్తి నవచరణ రాయుడు, గొల్లలవలస

తండ్రి: వాసూ! ప్రోగ్రెస్ కార్డు నాకు చూపించలేదేం?

వాసు: ఆందోళన కలిగించే విషయాలేమీ మీకు తెలియనివ్వకూడదని డాక్టరుగారు అమ్మకు చెబుతుంటే విన్నా డాడీ!

- పి.వి. రమణకుమార్, చిలకలూరిపేట



ష్‌ష్‌ష్... సీల్స్ గుర్తుపట్టేస్తాయ్!

‘చిన్నీ...’ అంటూ అమ్మ మనల్ని పిలిచిందనుకోండి. అది అమ్మ గొంతని మనకు అర్థమైపోతుంది. అలానే మన బంధువులు, చుట్టుపక్కల వారు ఎవరు మాట్లాడినా ఆ గొంతు ఎవరిదో మనం గుర్తుపట్టేస్తాం. ఇది మన మనుషులకు మాత్రమే తెలిసిన విద్య అనుకుంటే పప్పులో కాలేసినట్లేనండోయ్. ఎందుకంటే ఈ పనిని ఓ రకం సీల్‌లు కూడా అవలీలగా చేసేస్తాయట. ఈ మధ్యే పరిశోధనల్లో ఈ గమ్మత్తైన సంగతి తెలిసింది.

❖ సముద్రాల్లో జీవించే సీల్ జలచరాలు తెలుసుగా? వాటిల్లో ఎలిఫెంట్ సీళ్లు అని ఓ రకానివి ఉన్నాయి. వీటిలో మగవాటి ముఖానికి ఏనుగు తొండంలాంటి చిన్న నిర్మాణం ఉండటంతోనే వీటికా పేరు.

❖ సముద్ర తీరాల్లో ఇవి వందల సంఖ్యలో మందలుగా జీవిస్తుంటాయి.

❖ మనం మన చుట్టుపక్కల వారితో ఎలాగైతే కలిసిమెలిసి ఉంటామో అలాగే ఒకే మందలో ఉన్నవన్నీ ఎంతో కలుపుగోలుగా ఉంటాయి.

❖ ఇంకా విచిత్రం ఏమిటంటే ఒక దాని గొంతును మరొకటి చక్కగా గుర్తుపట్టేస్తుంది. వచ్చిన శబ్దాన్ని బట్టి అది ఏ సీల్ చేసిన శబ్దమో కూడా మిగిలిన వాటికి తెలిసిపోతుందట. ఆ ధ్వనిని బట్టి అది ఏం చెప్పాలనుకుంటుందో కూడా అర్థం చేసుకుంటుందట.

❖ ఇక పిల్ల సీళ్లు కూడా వీటి శబ్దాల్ని అనుకరిస్తూ ఒక్కో భావానికి ఒక్కో రకం శబ్దం చేయటం నేర్చేసుకుంటాయి.

❖ శాస్త్రవేత్తలు ఇవి చేసే ధ్వనులు, వాటికి పక్కవి ఎలా ప్రతిస్పందిస్తున్నాయనే విషయాల్ని రికార్డు చేశారు. దానిపై బోలెడు పరిశోధనలు చేసేసి ఈ చిత్రమైన విషయాల్ని బయటపెట్టారు.

మీకు తెలుసా?

- సీళ్లన్నింటిలో ఎలిఫెంట్ సీళ్లే పెద్దవి. వీటిలో సదరన్, నార్దర్న్ సీళ్లని మళ్లీ రెండు రకాలు.
- ఇవి మగవి 20 అడుగుల వరకు పొడవు, నాలుగు వేల కేజీలకుపైగా బరువు పెరుగుతాయి. అంటే మనిషికంటే చాలా పెద్దవన్నమాట.
- 20 ఏళ్లకు పైగా బతుకుతాయివి.
- మందకి కొన్ని మగ సీళ్లు నాయకత్వం వహిస్తాయి.
- వీటి జత సీళ్ల కోసం మగవాటి మధ్యలో పెద్ద యుద్ధాలే జరుగుతాయి.

గణ గణ గణ

ఏంటీ గంట మోత అనకండేం. ఎందుకంటే ఈ గంటకీ మోత మోగేటంత చరిత్ర ఉందండోయ్! అదేంటో తెలుసుకోవాలంటే తెచ్చేసుకోండి..



బాలభారతం

ఆగస్టు సంచిక

bb@ramojifoundation.org

Cell: 80085 51844

గబగబా అనండి!

- ▲ SANJEEV’S SIXTH SHEEP IS SICK
- ▲ DOUBLE BUBBLE GUM, BUBBLES DOUBLE.

చిలిపి ప్రశ్న

వినయ్ టూవీలర్‌లో పెట్రోల్ లేకపోయినా వేగంగా వెళుతున్నాడెలా?

- సీహెచ్‌వీవీఎస్ మూర్తి, పాల్వంచ

సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

	4	3	7		5			
		5	2		1		4	
	6	2			4	8		
						4	8	
	8			7			3	
	5	9						
		6	9			5	7	
	7		4		2	1		
			6		7	9	2	

భాషకూ సంగీతానికీ సంబంధం ఉందా?




ప్రశ్న: **మనం మాట్లాడే భాషకు, సంగీతానికి ఏదైనా సంబంధం ఉందా?**

- కె. లావణ్య, కూచిపూడి

జవాబు: శాస్త్రజ్ఞుల్లో చాలా మంది భాషకు, సంగీతానికి అవినాభావ సంబంధం ఉందని నిర్ధారణకు వచ్చారు. మానవులకు సంగీతానికి స్వాభావికమైన అభినివేశం లేకపోతే వారు మాట్లాడే మాటల్లో శ్రావ్యత, స్వర మాధుర్యం ఉండేవి కావు. ఆ స్వర మాధుర్యమే లేకుంటే మాట్లాడే మాటలు రోబోల నుంచి వెలువడే మాటల్లా, కేవలం శబ్దాల్లా మాత్రమే ఉండేవి. అవి వారి మనోభావాలు, ఆవేశం, సంతోషం, దుఃఖాల్ని వ్యక్తీకరించ లేకపోయేవి.

మానవుల నోటి నుంచి వెలువడే ప్రతి మాటలో ఉదాత్తమైన ఉచ్చారణ, విరామం, స్వర స్థాయి, శ్రుతి ఉంటాయి. మాటలకు సంబంధించిన ఈ ధర్మాలన్నింటినీ కలిపి భాషా శాస్త్రవేత్తలు స్వర జ్ఞానం అంటారు. కాబట్టి మానవులు మాట్లాడే మాటలకు ఉండే ఈ స్వర జ్ఞానం సంగీతంలోని స్వరాలకు దగ్గరగా ఉంటుందని, దాంతో వారి మాటలు వారి మనసులోని భావాల్ని తెలుపుతూ లయబద్ధంగా ఉంటాయని శాస్త్రజ్ఞుల భావన. ‘కొందరు మాట్లాడితే వీణ మీటినట్లుంటుంది’ అనే వ్యక్తీకరణను మనం వింటుంటాం. ఇప్పటి వరకు జరిగిన అధ్యయనంలో ప్రపంచంలోని ప్రతి సంస్కృతికి సంబంధించిన భాషను మాట్లాడే మాటల్లో సంగీతపు ఛాయలు లేకుండా లేవు.

- ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్




బొమ్మలో ఉన్నవే

బొమ్మలో W ఆంగ్ల అక్షరంతో మొదలయ్యే అంశాలున్నాయి. అవేంటో పట్టుకుని గడుల్లో రాయగలరా?

W

మొత్తం ఎన్ని?

ఇక్కడున్న బొమ్మలో మొత్తం ఎన్ని చతురస్రాలు ఉన్నాయో లెక్కకట్టగలరా?



సుడోకు:

1	4	3	7	8	5	6	9	2
8	9	5	2	6	1	3	4	7
7	6	2	3	9	4	8	5	1
6	3	7	1	2	9	4	8	5
4	8	1	5	7	6	2	3	9
2	5	9	8	4	3	7	1	6
3	2	6	9	1	8	5	7	4
9	7	8	4	5	2	1	6	3
5	1	4	6	3	7	9	2	8

జవాబులు: **బొమ్మలో ఉన్నవే:** Well. Wheel, Whale, Wolf, Web, Watermelon, Walrus, Wall **ఒకే ప్రశ్న:** ధన్వంతరి **చిలిపి ప్రశ్న:** టూవీలర్ అంటే సైకిల్ కాబట్టి! **మొత్తం ఎన్ని:** 16

వైద్యవిద్యార్థిని బలవన్మరణం

ముథోల్‌లో విషాదఛాయలు


మృతి చెందిన సవిత

ముథోల్,న్యూస్‌టుడే: నిర్మల్ జిల్లా ముథోల్‌లోని మహాలక్ష్మి కాలనీకి చెందిన దప్కుల్ సవిత 26 అనే వైద్య విద్యార్థిని మంగళవారం ఆత్మహత్య చేసుకున్నారు. దీంతో ముథోల్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. వైద్యురాలు అయినప్పటికీ సెలవుల్లో ఇంటికి వచ్చినప్పుడు అందరితో కలుపుగోలుగా ఉంటుంది. ఆమె మృతి చెందిందని తెలుసుకున్న గల్లీవాసులు కన్నీరుమున్నీరయ్యారు. ఎస్సై శ్రీనివాస్ కథనం ప్రకారం.. ముథోల్‌లోని మహాలక్ష్మి కాలనీలోని దప్కుల్ గంగాధర్ కుమార్తె సవిత ఇంటర్ పూర్తి కాగానే మెడిసిన్‌లో మంచి ర్యాంకు రావటంతో ఆదిలాబాద్‌లోని రిమ్స్ కళాశాలలో ఎంబీబీఏస్ పూర్తి చేసింది. రెండు సంవత్సరాల క్రితం ఉస్మానియా వైద్యకళాశాలలో పీజీ సీటు రావటంతో ఆమె మత్తువైద్య శాస్త్రంలో పీజీ చేస్తోంది. వరుసగా మూడు రోజులు సెలవులు రావటంతో ఇంటికి వచ్చింది. ఎప్పటిలాగే ఇంట్లో తల్లిదండ్రులతో కలిసి అన్ని పనులు చేసింది. వ్యవసాయ కుటుంబం కావటంతో తల్లిదండ్రులతో పాటు కుటుంబ సభ్యులు వ్యవసాయ పనులకు పొలానికి వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేనిసమయంలో మధ్యాహ్నం మత్తుసూది తీసుకోవటంతో అపస్మారక స్థితిలోకి వెళ్లింది. పడుకుందని భావించిన కుటుంబ సభ్యులు మధ్యాహ్నం పని మీద ఆమెను నిద్రలోంచి లేపటానికి ప్రయత్నించారు. అప్పటికే ఆమె అపస్మారక స్థితిలోకి వెళ్లింది. గమనించిన బంధువులు తల్లిదండ్రులకు సమాచారం అందించి వెంటనే ప్రైవేట్ వాహనంలో భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడి చేరుకునే లోపు మరిణించినట్లు వైద్యులు తెలిపారు. ఈమెకు రెండు నెలల క్రితం వివాహం నిశ్చయం జరిగింది. మరో నెలరోజుల్లో పెండ్లి ఉండటం ఈవిధంగా మృతి చెందటంతో కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు.. కాని ఆమె ఎందుకు ఆత్మహత్య చేసుకుందో ఇంకా తెలియరాలేదు. ఆమె తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఏడాదికే ఎంతెదిగి పోయిందో..


గతేడాది జూలై 16న అడెల్లి పోచమ్మ ఆలయం వద్ద మొక్క నాటుతున్న మంత్రి ఐకేరెడ్డి (దాచిన చిత్రం)


ఏడాది క్రితం తాను నాటిన మొక్క ఎదుగుదలను పరిశీలిస్తున్న మంత్రి ఐకేరెడ్డి

సారంగాపూర్, న్యూస్‌టుడే: చక్కటి సంరక్షణ బాధ్యతలను చేపడితే నాటిన మొక్కలు చక్కగా ఎదుగుతాయని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన అడెల్లి ఆలయం వద్ద అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి వచ్చారు. కార్యక్రమం అయిపోయాక గతేడాది తాను నాటిన మొక్క ఎక్కడ ఉందని అడిగి తెలుసుకున్నారు. అక్కడికి వెళ్ళి ఎదిగిన మామిడి చెట్టును చూసి ఆనందం వ్యక్తం చేశారు. గతేడాది సరిగ్గా జూలై 16న జడ్పీ ఛైర్మన్ శోభారాణి, అప్పటి పాలనధికారి జగన్ మోహన్‌తో కలిసి హరితహారంలో భాగంగా ఈ మామిడి మొక్కను నాటారు. 13 నెలల వ్యవధిలోనే రెట్టింపు కంటే ఎక్కువ ఎత్తు పెరిగిందని ప్రతి ఒక్కరు మొక్కలను ఇలా కాపాడితే హరిత తెలంగాణ త్వరలోనే సాకారమవుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు.

పశువులను తరలిస్తున్న లారీ పట్టివేత

వెంబడించి పట్టుకున్న సైనికులు ● త్రుటిలో తప్పిన ప్రమాదం

జైనథ్: మహారాష్ట్ర నుంచి అక్రమంగా తరలిస్తున్న పశువుల లారీని వెంబడించి ఆర్మీ జవానులు పట్టుకున్నారు. ఈ ఘటన జైనథ్ మండలం పిప్పర్‌వాడ టోల్‌ప్లాజా వద్ద మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్ర నుంచి ఆదిలాబాద్‌కు జాతీయ రహదారి మీదుగా అక్రమంగా పశువులను కుక్కి మూడు వాహనాల్లో తరలిస్తున్నారు. ఈ క్రమంలో మండలంలోని పిప్పర్‌వాడ టోల్‌ప్లాజా వద్దకు చేరుకోగానే డ్రైవర్లు లారీని ఆపకుండా డ్రమ్ములను ఢీకొంటూ వెళ్లారు. రహదారిపై వేగంతో లారీలు దూసుకెళ్లడంతో వాహనదారులు భయభ్రాంతులకు గురయ్యారని, త్రుటిలో ప్రమాదం తప్పిందని గ్రామస్థులు పేర్కొన్నారు. అదే సమయంలో మహారాష్ట్ర నుంచి హైదరాబాద్ వైపునకు వెళ్తున్న ఆర్మీ జవానులు గమనించి లారీలను వెంబడించారని తెలిపారు. తుపాకులు ఎక్కుపెట్టి ఎంహెచ్ 36 ఎఫ్ 3128 అనే టూరాస్‌ను పట్టుకున్నారని, మిగతా రెండు పశువుల వాహనాలు తప్పించుకున్నాయన్నారు. ఈ లారీలో సుమారు 50 వరకు పశువులు ఉన్నాయని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న జైనథ్ సీఐ శ్రీనివాస్, ఎస్సై పుల్లయ్య అక్కడికి చేరుకోవడంతో లారీని అప్పజెప్పామని తెలిపారు. మహారాష్ట్ర సీఐ ఖాన్ పోలీసు సిబ్బందితో టోల్‌ప్లాజాకు చేరుకొని వాహనాలను తీసుకెళ్తామని పేర్కొనగా వారించామని గ్రామస్థులు తెలిపారు. ఎస్సైని సమాచారం కోరగా డ్రైవరు పరారయ్యారని, రాతి అయ్యిందని తర్వాత వివరాలు వెల్లడిస్తామని సమాధానమిచ్చారు.

కనులపండువగా కృష్ణాష్టమి వేడుకలు


కుంటాలలో శ్రీకృష్ణుడి పల్లకి శోభాయాత్రకు తరలివచ్చిన గ్రామస్థులు


ఉట్టికొట్టేందుకు పోటీ పడుతున్న యువకులు

కుంటాల, న్యూస్‌టుడే: నిర్మల్ జిల్లా కుంటాలతోపాటు వివిధ గ్రామాల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను మంగళవారం నిర్వహించారు. కుంటాలలో వారం రోజులుగా కొనసాతున్న ఉత్సవాలు మంగళవారంతో ముగిశాయి. తెల్లవారుజామున ఆలయంలో కాగడ హారతి, అభిషేకం, అర్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో తరలివచ్చారు. శ్రీకృష్ణుడి విగ్రహాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకిలో ఉంచి గ్రామంలోని ప్రధాన వీధుల్లో బాజాభజంత్రీలతో శోభాయాత్ర నిర్వహించారు. ఉట్టికొట్టే కార్యక్రమంలో భక్తులు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉట్టి కొట్టిన విజేతకు రూ. 4001 నగదును అందజేశారు. భక్తులకు ఇబ్బంది కలుగకుండా యువకులు సేవలందించారు. గ్రామాభివృద్ధి సమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. మహారాష్ట్ర సరిహద్దు గ్రామాలతోపాటు వివిధ మండలాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

ఆగిఉన్న లారీని ఢీకొట్టిన ద్విచక్రవాహనం


మృతి చెందిన రాంచందర్


రాంచందర్ (పాత చిత్రం)

దిలావర్‌పూర్: ఆయనొక మంచి రైతు.. అందరితో కలుపుగోలుగా ఉండే వ్యక్తి. అందరు ఆదర్శంగా చెప్పుకొనే మనస్తత్వం. విధి ఆయనపై చిన్నచూపు చూసింది. తక్కువ వయస్సులోనే తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున కుమార్తె సంతోషంగా బడికెళ్లాలని భావించి, కొత్త బూట్లు తెస్తానని చెప్పి ఇంటి నుంచి నిర్మల్ బయల్దేరిన ఆరైతు తిరిగి కూతురు వద్దకు చేరుకోలేదు. రోడ్డు ప్రమాదం ఆయన్ను కబళించిన విషాద సంఘటన సోమవారం రాత్రి నిర్మల్-భైంసా ప్రధాన రహదారిపై చిట్యాల్ వంతెన సమీపంలో జరిగింది. ఈ ప్రమాదంలో దిలావర్‌పూర్ మండలం కాల్వ తండా గ్రామానికి చెందిన రైతు అజ్మోత్ రాంచందర్ (35) దుర్మరణం చెందాడు. భైంసా నుంచి నిర్మల్ వైపు ప్రయాణిస్తున్న భారీలోడుతో వస్తున్న లారీ ఇరుసు ఒక్కసారిగా విరిగి కిందపడటంతో డ్రైవర్ వాహనాన్ని అకస్మాత్తుగా రోడ్డుపైనే నిలిపాడు. అదే సమయంలో కాల్వ తండా నుంచి నిర్మల్ వైపు ప్రయాణిస్తున్న రాంచందర్ ఆగివున్న లారీని ఢీకొట్టి అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయనకు భార్య లత, ఇద్దరు కుమారులు రీతు, బాలు, కుమార్తె హర్షిత ఉన్నారు. ఈ మేరకు నిర్మల్ గ్రామీణ ఎస్సై సునీల్‌కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించి, విచారణ చేపట్టారు. లారీ చోదకుడుపై కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబం

కాల్వ తండా గ్రామానికి చెందిన పుల్సింగ్ నాయక్, సక్రీబాయిలకు ఇద్దరు కుమారులు. వీరిలో చిన్న కుమారుడు గతంలో మృతిచెందగా, పెద్ద కుమారుడు రాంచందర్ రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. దీంతో వారి కుటుంబం ఇంటి పెద్ద దిక్కును కోల్పోయింది. అందరితో కలుపుగోలుగా ఉండే రాంచందర్ రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందడంతో వారి కుటుంబీకులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

ప్రమాదవశాత్తు రైలు కింద పడి మధ్యప్రదేశ్ నివాసి మృతి

కాగజ్‌నగర్/సిర్పూరు(టి): సిర్పూరు(టి)-బల్లార్షా రైల్వే స్టేషన్ మధ్యలో ఎక్స్‌ప్రెస్ రైలు నుంచి ప్రమాదవశాత్తు కింద పడి మధ్యప్రదేశ్ నివాసి, యువకుడు రాహుల్ హెడే(19) సోమవారం ఉదయం మృతి చెందినట్లు మంచిర్యాల రైల్వే ఎస్ఐ జితేందర్ రెడ్డి తెలిపారు. ఆయన కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మధ్యప్రదేశ్‌లోని చోర్‌పాండ్రా గ్రామానికి చెందిన యువకుడు రాహుల్ హెడే తన బంధువులతో కలిసి బెంగళూర్ నుంచి బల్లార్షా వైపు సంఘమిత్ర ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణిస్తుండగా ప్రమాదవశాత్తు రైలు నుంచి కింద పడగా తలకు బలమైన గాయాలతో అక్కడికక్కడే మృతి చెందినట్లు చెప్పారు. బంధువులకు సమాచారం అందించినట్లు చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్ఐ పేర్కొన్నారు.

జ్వరంతో గిరిజన చిన్నారి మృతి

ఉట్నూరు గ్రామీణం: ఉట్నూరు మండలంలోని వంకతుమ్మకు చెందిన చిన్నారి లక్ష్మీ(7) జ్వరంతో సోమవారం రాత్రి తుమ్మగూడాలో మృతి చెందింది. వంకతుమ్మకు చెందిన మృతురాలు లక్ష్మీ గత మూడు రోజుల క్రితం ఇంద్రవెల్లి మండలంలోని తుమ్మగూడాకు వెళ్లింది. అక్కడ జ్వరం తీవ్రమై మృతి చెందిందని మృతురాలి తండ్రి సూర్యభాణు, బంధువులు రోధిస్తూ తెలిపారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: వ్యాపారాభివృద్ధికి శ్రీ మహావిష్ణువును ఎలా పూజించాలి?, ఇంట్లో దైవశక్తి పెరిగి శుభాలు జరగడానికి పాటించాల్సిన నియమాలు?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: బృందావనం (రాజేంద్రప్రసాద్, రమ్యకృష్ణ).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': మసాలా వంటలు 'చికెన్ పన్నీర్ కర్రీ', 'ప్రాన్స్-65', కారం కారంగా 'పెప్పర్‌ఫిష్', చెఫ్స్ స్పెషల్ 'రాజస్థానిమటన్‌కర్రీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి-2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 నా షో నా ఇష్టం
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 5:30, రా. 10:30, 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ - (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
- ★ జీవనరేఖ - విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, సా. 4:00)
- ★ బాడీ మైండ్ & సోల్- అంతరంగం (ఉ. 10:00)
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (మ. 2:00, రా. 7:00)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (మ. 2:30, రా. 09:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొరకని దొంగ (కృష్ణ, రజని), 10-00: మార్నింగ్ షో: ఏది నిజం? (నాగభూషణం. జానకి), మధ్యాహ్నం: 1-00: మాటీనీ: వీడెవడండీ బాబు! (మోహన్‌బాబు శిల్పాశెట్టి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: దెయ్యాలమేడ (కార్తీక్, అంబిక), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: శభాష్ సూరి(ఎన్టీఆర్, కృష్ణకుమారి), 10-00 సెకండ్ షో: దొంగ కోళ్ళు (రాజేంద్రప్రసాద్, సుమలత).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - మష్రూమ్ మసాలా గారెలు, జొన్న గోంగూర పులిహోర, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో - మిల్లెట్ సాసేజ్ బ్రాత్, లీఫీ అండ్ వెజ్జి రెడ్ రైస్, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు - హెల్తీ పౌడర్ విత్ బనానా, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ - మ్యాంగో సలాడ్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - పెసర కట్టు, బెండకాయ వేపుడు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - గోవన్ సోరక్ కర్రీ - గోవన్ క్యూసైన్, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ - మాక్రోనీ చీజ్ బాల్స్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - ఫిష్ కలీయ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఫ్రైడ్ బట్టర్ చికెన్, మ.1.00: వావ్ ఏమి రుచి (స్క్యూవర్స్ స్పెషల్) - మస్టర్డ్ చికెన్ స్క్యూవర్స్, మమోడీప్ మస్టర్డ్ వెజిటబుల్స్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - తోటకూర గారెలు, మ.1.45: ట్రెండీ ట్రీట్స్, మ.2.30: చోటా చెఫ్ - స్ప్రింగ్ ఆనియన్ స్వీట్ కార్న్ పిజ్జా, సా.5.15: స్నాక్స్ - వంకాయ పకోడీ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయం, చోడవరం, విశాఖ జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30తీర్థయాత్ర: శ్రీ సరస్వతి ఆలయం, అనంతసాగరం, మెదక్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).



జడ్పీలో జాతీయజెండా ఎగురవేసి నవభారత నిర్మాణం కోసం ప్రతిజ్ఞ చేస్తున్న జడ్పీఅధ్యక్షురాలు శోభారాణి, మంత్రి జోగురామన్న, ఎంపీ గోడం నగేష్, జడ్పీ సీఈవో జితేందర్‌రెడ్డి తదితరులు

నవభారత నిర్మాణం కోసం ప్రతిజ్ఞ

ఆదిలాబాద్ పట్టణం, న్యూస్‌టుడే: నవభారత నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కలసి నడుద్దామంటూ జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతినబూనారు. స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జడ్పీ కార్యాలయంలో అధ్యక్షురాలు శోభారాణి జాతీయజెండాను ఆవిష్కరించారు. ఎంపీ గోడం నగేష్ నవభారత నిర్మాణం కోసం అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. 1942 సంవత్సరంలో క్విట్ ఇండియా ఉద్యమం కోసం స్వాతంత్ర్య సమరయోధులు ప్రతిజ్ఞ చేసి 1947లో స్వాతంత్ర్యం సాధించుకున్నట్లే 2022 నాటికి నవ భారత నిర్మాణం కోసం అందరూ కలసి రావాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛభారత్ నిర్మాణానికి పేదరికం లేని, అవినీతి, ఉగ్రవాద, మతోన్మాద, కులరహిత భారతదేశం కోసం చేయి చేయి కలిపి ఆత్మసాక్షిగా కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో మంత్రి జోగు రామన్న, జడ్పీ సీఈవో జితేందర్‌రెడ్డి, మహిళా శిశు సంక్షేమ నిర్వాహకురాలు కస్తాల ప్రేమల, జడ్పీటీసీ సభ్యులు అశోక్, కేశవ్‌గిత్తే, తెరాస నాయకులు మంచికట్ల ఆశమ్మ, యూనిస్‌అక్బానీ తదితరులు పాల్గొన్నారు.

తొలి శుద్ధజల సరఫరా ఆలయంగా 'అడెల్లి'

దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



శుద్ధజల పథకాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

సారంగాపూర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో శుద్ధజలం అందించే తొలి దేవాలయంగా అడెల్లి మహాపోచమ్మ చరిత్రలో నిలిచి పోనుందని దేవదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం అడెల్లి మహాపోచమ్మ ఆలయం వద్ద భక్తుల కోసం మిషన్ భగీరథలో భాగంగా గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరా, పారిశుధ్య శాఖ ఆధ్వర్యంలో రూ.16 లక్షలతో 2 లక్షల లీటర్ల సామర్థ్యతో నిర్మించిన శుద్ధజల నీటి నిల్వనిధి(సంపు)ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అడెల్లి ఆలయం వద్ద తాగునీటి సమస్య శాశ్వతంగా తీరిందన్నారు. వచ్చే ఏడాది నుంచి గోదావరి నీరే పోచమ్మ తల్లి చెంతకు రానుందని పేర్కొన్నారు. దేవదాయశాఖలో నిధులు పుష్కలంగా ఉన్నాయని గతేడాది సీఎం కేసీఆర్ రూ.50 కోట్లు కేటాయిస్తే కేవలం రూ.25 కోట్లు మాత్రమే ఖర్చయ్యాని తెలిపారు. ఆలయాల వద్ద అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేస్తే గుత్తేదారులకు నిర్ణీత సమయంలోనే డబ్బుల చెల్లింపులు చేయిస్తామని చెప్పారు. నిర్మల్ జిల్లాలో 350 ఆలయాలకు పునరుద్ధరణ పనులు చేపట్టామన్నారు. గృహనిర్మాణ సంస్థలో సైతం నిధులు పుష్కలంగా వున్న ఇళ్ళ నిర్మాణం చేపట్టడానికి ఎవరూ ముందుకు రాకపోవడంపై ఆయన విచారం వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 71 ఏళ్లు గడిచిందని తెలంగాణ ప్రజలు మాత్రం ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుతోనే స్వాతంత్రులయ్యారని ఆయన చమత్కరించారు. ఆంధ్ర పాలనలో ఈ ప్రాంతం పూర్తిగా వెనకబడి పోయిందని మూడేళ్ల నుంచే అభివృద్ధి పథంలో రాష్ట్రం ముందుకు పోతున్న సంగతిని గుర్తు చేశారు. అడెల్లి ఆలయ అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేస్తామని స్వాగత తోరణం, కోనేరు ఆధునీకరణ, రాజగోపురం నిర్మాణ పనుల్లో వేగాన్ని పెంచాలని అధికారులకు సూచించారు. మరో 20 మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు తక్షణం మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. అటవీశాఖ అభ్యాంతరాలు వీగిపోయాయని త్వరలో బోథ్-అడెల్లి రహదారి పనులు ప్రారంభమవుతాయని ఆశభావం వ్యక్తం చేశారు. సంపు నిర్మాణ పునులు వేగవంతంగా పూర్తిచేసిన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. అనంతరం ఆలయ పరిసరాల్లో మొక్కలు నాటారు. అంతకు ముందు సతీమణి విజయలక్ష్మితో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పోచమ్మను దర్శించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచి దేవిశంకర్, ఎంపీటీసీ కొత్తూర్ ఎర్రవ్వ, జడ్పీటీసీ రొడ్డ సునిత, నిర్మల్ పురపాలక అధ్యక్షుడు గణేష్‌చక్రవర్తి, ఆలయ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ ఛైర్మన్ రాజ్‌మహ్మద్, ఎఫ్‌ఏసీఎస్ ఛైర్మన్ రాంకిషన్‌రెడ్డి, పారిశ్రామికవేత్త మురళీధర్‌రెడ్డి, దేవదాయ, ధర్మదాయ డివిజన్ ఇన్‌స్పెక్టర్ రవికిషన్, ఆలయ ఈవో నారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ జిల్లా ఇంజనీరింగ్ అధికారి దేవేందర్‌రెడ్డి,డీఈ శ్రీనివాస్, తహసీల్దార్ శ్యాంసుందర్, ఎంపీడీవో గంగాధర్, నాయకులు జీవన్‌రావు, మారుతి, మాధవరావు, రాజేశ్వర్, రాంరెడ్డి, నారాయణరెడ్డి, మల్లేష్, నర్సారెడ్డి, విద్యార్థులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కుళాయి ద్వారా శుద్ధజలాన్ని విడుదల చేస్తున్న మంత్రి ఐకేరెడ్డి



కైలాష్‌టేకిడి వద్ద సంప్రదాయ గీతాలు పాడుతూ నృత్యాలు చేస్తున్న యువతులు, మహిళల



గోధుమల బుట్టలతో బంజారా యువతులు

కైలాష్ టేకిడిలో ఘనంగా తీజ్ వేడుకలు

రెండువేల మందికి పైగా పాల్గొన్న బంజార మహిళలు

బోథ్, న్యూస్‌టుడే: బోథ్ మండలం నిగిని పంచాయతీలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కైలాష్‌టేకిడి ఆలయం వద్ద మంగళవారం తీజ్ వేడుకలను లింబాజీ మహారాజ్ ఆధ్వర్యంలో బంజారా సమాజ్ వారు ఘనంగా నిర్వహించారు. ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలతో పాటు మహారాష్ట్రా నుంచి రెండువేల మందికి పైగా బంజారా యువతులు, మహిళలు వేడుకల్లో పాల్గొన్నారు. తొమ్మిది రోజుల క్రితం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బుట్టలో పెంచిన గోధుమలకు ప్రత్యేక పూజలు చేశారు. సాంప్రదాయ గీతాలు, డోల్ మధ్య నృత్యాలు చేశారు. ఏటా ఆయా గ్రామాల నుంచి బంజారాలు ఇక్కడకు వచ్చి సామూహికంగా తీజ్ ఉత్సవాలను జరుపుకొంటామని వారు పేర్కొన్నారు. పూజల అనంతరం గోధుమల బుట్టలను స్థానిక వాగులో నిమజ్జనం చేశారు. కైలాష్ టేకిడి ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నిగిని మాజీ సర్పంచులు జాదవ్ బద్రునాయక్, రాథోడ్ రామారావ్, ఆలయ కమిటీ సభ్యులు రొడ్యానాయక్, లింగన్నపటేల్, ఎమ్.శంకర్, మేన్ సింగ్, లింబాద్రి, నరెందర్‌రావ్, తదితరులు పాల్గొన్నారు.

భారీ త్రివర్ణ పతాకంతో ప్రదర్శన

ఆదిలాబాద్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: వర్తక, వాణిజ్య, వ్యాపారుల సంఘం(సీఓసీ) ఆధ్వర్యంలో మంగళవారం పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక దేవిచంద్ కూడలిలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు జగదీశ్ అగ్రవాల్ జాతీయ జెండా ఎగురవేశారు. అంతకుముందు అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 70 ఏళ్లు గడిచిన సందర్భంగా ఆ సంఘం నాయకులు 70 మీటర్ల పొడవు ఉన్న త్రివర్ణ పతాకాన్ని చేతబట్టి దేశభక్తి గీతాలు ఆలపిస్తూ పట్టణ పురవీధుల్లో ప్రదర్శించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు చంద్రశేఖర్ వైద్య, ఎం.మహేందర్, బి.గజేందర్, కందుల రవీందర్, వెంకట్‌రెడ్డి, మతీన్, అంజద్, యూసుఫ్, గంద్రత్ సంతోష్, మహాజన్ రాజు, కిరాణ సంఘం అధ్యక్షుడు బండారి వామన్, సందీప్ అగ్రవాల్ తదితరులు పాల్గొన్నారు.



భారీ త్రివర్ణ పతాకంతో వర్తక, వాణిజ్య, వ్యాపారుల సంఘం నాయకుల ర్యాలీ



జొన్నలను జాతీయ జెండా నమూనాలో అద్దంపై అతికించిన దృశ్యం.. చిత్రంలో కొల్లూరి రమేశ్



జొన్నలతో తయారు చేసిన అంబేడ్కర్ చిత్రం

జొన్నలతో జాతీయ జెండా, అంబేడ్కర్ చిత్రం

దండేపల్లి, న్యూస్‌టుడే: జొన్నలను అద్దంపై జాతీయ జెండాను పోలి ఉండే విధంగా అతికించి అబ్బురపరిచారు దండేపల్లి మండలం ధర్మరావుపేటకు చెందిన కొల్లూరి రమేశ్. రమేశ్ జొన్నలను తీసుకుని వాటికి జెండాకు సంబంధించిన మూడు రంగులు అద్దారు. అనంతరం ఒక అద్దంపై జెండా కొలతలు గీసుకుని అందులో కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగులతో పాటు మధ్యలో నీలి రంగు ధర్మ చక్రం మాదిరిగా రంగుల జొన్నలను అతికించి అందంగా తీర్చిదిద్దారు. దీంతో పాటు రాజ్యాంగ నిర్మాత డా.అంబేడ్కర్ చిత్రాన్ని ఒక అద్దంపై గీసి దీనిపై జొన్నలు అతికించి అందమైన చిత్రాన్ని తయారు చేశారు. అరకిలో జొన్నలతో 10 రోజుల పాటు కష్టపడి ఈవిధంగా జాతీయ జెండా, అంబేడ్కర్ చిత్రాన్ని తయారు చేసినట్లు రమేశ్ తెలిపారు. మంగళవారం వీటిని చూసిన పలువురు రమేశ్‌ను అభినందించారు.

మదినిండా మువ్వన్నెల జెండా

ఏసీసీ(మంచిర్యాల), న్యూస్‌టుడే: ఒంటినిండా నగలు వేసుకున్న వారిని చూస్తుంటాం.. పూర్తిగా బంగారు నగలతోనే దుస్తులను కుట్టించుకుని ధరించిన వ్యక్తులు ఇటీవల అక్కడక్కడ కనిపిస్తున్నారు. వ్యాపారం నిమిత్తం మంచిర్యాల జిల్లాకేంద్రానికి వచ్చిన దిల్లీకి చెందిన ఓ యువకుడు తనకున్న దేశాభిమానాన్ని చొక్కా రూపంలో చూపించారు. మువ్వన్నెల జెండాను చొక్కాగా కుట్టించుకుని ప్రజలను ఆకట్టుకున్నారు. ఆయన్ను ఆప్యాయంగా పలకరిస్తూ సెల్ఫీలు దిగారు. ఆరేళ్లుగా గణతంత్ర, స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ చొక్కాను ధరిస్తున్నానని చెప్పారు. ఎన్నేళ్లయినా చొక్కాను ఇలాగే ధరిస్తానని చెబుతున్నారు.

